VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర

	ఎఱంబుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 4-70	రు. 5-00
3 నెలలకు	14-00	15-00
6 నెలలకు	28-20	30-00
సంవత్సరమునకు	56-40	60-00

దినపత్రిక 15 పైసలు

ఆదివారంసంచిక 20 పైసలు

చందా వివరాలు

సంపుటి 22 సంచిక 173 | విజయవాడ 7-9-72 గురువారం | 6 పేజీలు 15 పైసలు



వర్జీనియా పుగాకునిల్వల విడుదలకు చర్యలు

శాసనమండలిలో శ్రీ వై.వి. కృష్ణారావు సావధాన తీర్మానానికి మంత్రి సమాధానం

హైదరాబాద్, సెప్టెంబరు 6

వర్జీనియా పుగాకు ప్యాకర్స్‌వద్దనున్న నిల్వలను ప్రభుత్వం విడుదల చేస్తేనే రైతులకు డబ్బు అందుతుందని, ఈ నిల్వలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కమ్యూనిస్టునాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు చేసిన విజ్ఞప్తిని నేడు శాసనమండలిలో మార్కెటింగ్ మంత్రి శ్రీ డి. మునిస్వామి అంగీకరించారు.

పెద్ద ఎత్తున పేరుకొనిపోయిన వర్జీనియా పుగాకు నిల్వల గురించి నేడు శాసనమండలిలో శ్రీ కృష్ణారావు సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

సావధాన తీర్మానానికి మంత్రి శ్రీ మునిస్వామి సమాధానమిస్తూ, వర్జీనియా పుగాకు ఉత్పత్తి 1971-72లో 2 అంతకుముందు సంవత్సరం కంటే దాదాపు 20 మండి 25 మిలియన్ కిలోల వరకు పెరిగిందని అందువల్ల కొన్ని ఎన్నికచేసిన ప్రాంతాల్లోనే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఎస్. టి. సి. రైతుల వద్దనున్న 9.3 మిలియన్ కిలోల పుగాకును కొనుగోలు చేసిందన్నారు.

రైతులవద్ద పుగాకు నిల్వచేసేసౌకర్యాలు లేనందువల్ల గత్యంతరం లేక పుగాకు ప్యాకర్స్‌కు యిచ్చారనీ ప్యాకర్స్ ఇంత వరకూ రైతులకు డబ్బు చెల్లించలేదని అందువల్ల ఈ నిల్వలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ కృష్ణారావు కోరారు.

ఇందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి హామీ యిచ్చారు.

ప్రభుత్వం ఎన్ని "కట్టుదిట్టమైన చర్యలు" తీసుకున్నప్పటికీ ధరల పెరుగుదలనుండి ప్రజలు వెంటనే బయటపడే అవకాశం లేదని ఆర్థికమంత్రి చావన్ స్వయంగా అంగీకరించారు.

అందరి టీచరకు లిబరలైజ్డ్ పెన్షన్ పథకం వర్తింపు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 6

స్థానిక సంస్థల, ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ల ఉపాధ్యాయులకు కూడా లిబరలైజ్డ్ పెన్షన్ పథకాన్ని అనువర్తింప చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ఉపాధ్యాయుల వారోత్సవం సందర్భంగా లిబరలైజ్డ్ పెన్షన్ పథకాన్ని అందరి టీచర్లకు వర్తింపచేసేందుకు ప్రభుత్వం మాత్రప్రాయంగా ఆమోదించిన విషయాన్ని ఈవేళకు తెలిపేందుకు సంతోషిస్తున్నానని 1973 ఏప్రిల్ 1 నుంచి పథకం అమలులోకి వస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ విషయమై త్వరలోనే ఉత్తరువులు జారీ అవుతాయని కూడా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేసే డి.ఇడి. టీచర్లను సెలెక్షన్ గ్రేడ్‌లో చేర్చుకోవలసిందిగా ఇటీవల ప్రభుత్వం అదేశాలిచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు.

డి. ఇడి. టీచర్లకు సంబంధించి, పర్మనెంటు ఉద్యోగాలలో 3/4 వంతు ఉద్యోగాలను సెలెక్షన్ గ్రేడులో చేర్చవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు.

"ప్రతి సంవత్సరం 500 తక్కువకాకుండా డి ఇడి. టీచర్ల ఉద్యోగాలను సెలెక్షన్ గ్రేడ్‌లో చేర్చవలసిందిగా అదేశించారు. ఆ మేరకు 3421 ఉద్యోగాలను సృష్టించవలసి వుంది.

అలాగే సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఏటా 5 శాతం ఉద్యోగాలను మొత్తం 25 శాతం ఉద్యోగాలకు మించకుండా సెలెక్షన్ గ్రేడులో చేర్చాలి. ఆ మేరకు 14,156 ఉద్యోగాలను సృష్టించవలసి వుంది అని ముఖ్యమంత్రి చెప్పారు.

అదనపు ఉద్యోగులను సృష్టిస్తూ ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తూందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

సాగర్ సిబ్బందికి గ్రాటుయిటీ సమస్య

శాసనమండలిలో గందరగోళం

హైదరాబాదు, సెప్టెంబరు 6

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో రిట్రెంచ్ చేయబడిన శాశ్వతికఉద్యోగులకుగ్రాట్యుటీ చెల్లించవలసిందిగా హైకోర్టు యిచ్చిన ఆదేశాన్ని ప్రభుత్వంఅమలుపరచకపోవటం వల్ల నేడు శాసనమండలిలో వాయిదా ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

ఈ విషయమై దాదాపు అర్ధగంటపాటు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులకు నష్టపరిహారం, గ్రాట్యుటీ చెల్లించవలసిందిగా హైకోర్టు రెండు నెలల క్రితం ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంటే ప్రభుత్వం ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించలేదు.

అంతకు ముందు శ్రీ యాదులు లచ్చన్న రాజగోపాలనాయుడు అడిగిన వ్యవస్థ వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసారెడ్డి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు విధులలో కోత విధించడంవల్ల ఇంజనీరింగ్ మినిస్టీరియల్ సిబ్బంది అదనంగా వున్నారని తెలిపారు.

అయితే ఇంతవరకూ ఏ ఒక్కరినీ రిట్రెంచ్ చేయలేదని, వీలైనంతవరకు అదనంగావున్న సిబ్బందిని ఇతరచోట్ల నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

ఈ సమయంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర జోక్యం చేసుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టులో రిట్రెంచ్ చేయబడిన శాశ్వతిక ఉద్యోగుల సమస్యపై హైకోర్టు తీర్పు యిచ్చి రెండు నెలలైన గ్రాట్యుటీ యివ్వలేదని, ఒక నెల లోపుగా గ్రాట్యుటీ చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగుల శ్రేయస్సు వల్ల ప్రతిపక్షాల కంటే మాకు శ్రద్ధ వున్నదని, ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించేది "మేము" అని శ్రీ నరసారెడ్డి అన్నారు.

మంత్రి తన చేజారుంచి ఉద్యోగులకు చెల్లించడం లేదని "మేము చెల్లించేది" అని మంత్రి వాడిన పదాన్ని ఉపసంహరించుకోవాలని శ్రీ కె. ఎల్. మహేంద్ర కోరారు. ఇతర ప్రతిపక్ష సభ్యులు కూడా మంత్రి ఉపయోగించిన పదాలను ఉపసంహరించుకోవాలని కోరారు. దీనిపై సభలో చాలా సేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం ప్రతినిధిగా "మేము" అన్న పదాన్ని మంత్రి వాడారని చెప్పారు ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించడాన్ని త్వరితం చేయవలసిందిగా మంత్రి విధ్యుక్త సభ్యులు శ్రీ తోట రామస్వామి అదేశించారు.

సభ్యులు ఎదే పదే విజ్ఞప్తి చేసిన అనంతరం గ్రాట్యుటీచెల్లించటాన్నిత్వరితం చేసేందుకు మంత్రి అంగీకరించారు.

మ్యూనిచ్‌లో 9 మంది ఇజ్రాయిల్ బందీలతోపాటు 14 మంది మృతి

మ్యూనిచ్, సెప్టెంబర్ 6

పాలస్తీనా గెరిల్లాలు బందీలుగాపట్టుకున్న ఇజ్రాయిల్ క్రీడా కారులను విడిపించేందుకు పోలీసులు జరిపిన కాల్పుల ఫలితంగా చెలరేగిన పోరాటంలో మొత్తం 14 మంది చనిపోయారు.

చనిపోయినవారిలో తొమ్మిది మంది ఇజ్రాయిల్ క్రీడాకారులు, నలుగురు అరబ్ గెరిల్లాలు. ఒక పోలీసు వున్నారని, ఒబారియన్ అంతరంగికశాఖ మంత్రి బ్రూనో మెర్క్ నెదిక్కడ పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

విమానాశ్రయంవద్ద జరిగిన పోరాటం అనంతరం ముగ్గురు అరబ్ గెరిల్లాలను కస్టడీలోకి తీసుకున్నారు. మరొకరి అచూకి తెలియలేదు.

చేతి బాంబును ప్రేల్చుకోవటం ద్వారా ఒక గెరిల్లా తనంతటతానే చనిపోయాడు. ఈ ప్రేలుడువల్ల హెలికాప్టర్‌లో మంటలు ఏర్పడి అందులో వున్న ఇజ్రాయిల్ బందీలు మంటలలో చిక్కుకుపోయారు.

విమానంలోకి ఇజ్రాయిల్ బందీలను కళ్ళకు గంతలుకట్టి చేతులనువెనుక కాళ్ళతో కట్టి ఎక్కించారు.

తరువాత పోలీసులు తమను చుట్టుముట్టారని తెలుసుకున్న గెరిల్లాలు తమ అయిదు ధాలను హెలికాప్టర్‌వైపు ఎక్కుపెట్టారని అధికారులు తెలిపారు. గెరిల్లాలు అగ్నిమాపక యంత్రాలపై కూడా కాల్పులు జరపటంతో మండుతున్న హెలికాప్టర్ వైపు అని వెళ్ళలేక పోయాయి

ఈ గెరిల్లాలు, ఇజ్రాయిల్ బందీలతో ఒలింపిక్ గ్రామంనుండి 25 మైళ్ళదూరంలో వున్న విమానాశ్రయానికి హెలికాప్టర్‌లో చేరుకున్న తరువాత పోరాటం ప్రారంభమయింది.

ఒలింపిక్ గ్రామంలో విన్న ఇజ్రాయిలీ క్రీడాకారులను యిద్దరిని గెరిల్లాలుకాల్చివేసి మిగతా వారిని బందీలుగా తీసుకున్నారు. ఈ రోజు జరిగిన పరిణామాలతో ఒలింపిక్ పోటీ కొనసాగింపులో అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది.

ఆగస్టు 26 వ తేదీన ప్రారంభమయిన ఒలింపిక్ పోటీలు సెప్టెంబర్ 10 వ తేదీ వరకు జరగవలసి వున్నది.

ఈ రోజుసమావేశమయి పోటీల భవితవ్యాన్ని నిర్ణయించవలసిందిగా అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీని కోరగలనని పశ్చిమ జర్మనీ ఒలింపిక్ కమిటీఅధ్యక్షులుతెలిపారు

ఒలింపిక్ గ్రామంనుండి హెలికాప్టర్‌లో బందీలతో వచ్చిన గెరిల్లాలు ఫ్యూర్‌స్టేన్ ఫేల్డ్ బ్రక్ విమానాశ్రయానికి వచ్చారు. అయితే వెంటనే తమ హెలికాప్టర్ పైకిలేచి 30 నిమిషాలు ఆకాశంలో తిరిగిన తరువాత లుఫ్తాన్సా బోయింగ్-727 విమానంవద్దకు హెలికాప్టర్లను దించారు. లుఫ్తాన్సా విమానంలో ఇజ్రాయిల్ బందీలతో తమ ఇష్టం వచ్చిన ప్రదేశానికి వెళతామని అంతకుముందు తెలియచేశారు.

హెలికాప్టర్లు క్రిందకు దిగిన తరువాత ఇద్దరు గెరిల్లాలు క్రిందకుదిగి లుఫ్తాన్సా విమానంవైపు వెళ్ళారు. విమానం నుండి గెరిల్లాలు వెనక్కి తిరిగిన చోటనుండు పోలీసులు వారిపై కాల్పులు జరిపారు.

హెలికాప్టర్లలో వున్న ఇద్దరు పశ్చిమ జర్మనీ పైలెట్లు క్రిందకు దిగారు. వారిలో ఒకరు గెరిల్లాలకు, పోలీసులకు మధ్య జరిగిన కాల్పులలో చిక్కుకుపోయి గాయపడ్డారు.

విభ్రాంతి

విమానాశ్రయం వద్ద కాల్పుల అనంతరం ఇజ్రాయిల్ బందీలు తప్పించుకోగలిగారని అంతకు ముందు ప్రకటించిన మ్యూనిచ్ మేయర్ తరువాత చనిపోయారని ప్రకటించడం పత్రికావిలేకరులకు ఆశ్చర్యం కలిగించింది.

ఇజ్రాయిల్‌లో నిర్బంధంలో వున్న 200 మందిరాజకీయ ఖైదీలను విడుదల చేస్తూనే ఇజ్రాయిల్ బందీలను విడుదల చేయటం

(మిగతా 5 వ పేజీలో)

ఒలింపిక్ పోటీలు కొనసాగింపు

మ్యూనిచ్, సెప్టెంబరు 6

ఒలింపిక్ పోటీలను అనుకున్న ప్రకారం కొనసాగించాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

అరబ్ గెరిల్లాలు ఇజ్రాయిల్ క్రీడాకారులను బందీలుగా తీసుకొన్న అనంతరం జరిగిన ఘటనలలో 19 మంది చనిపోయినప్పటికీ పోటీలు కొనసాగించాలని కార్యవర్గం నిశ్చయించింది.

నిన్నటి ఘటనలవల్ల అడ్డం పోటీలు మంగళవారం పోటీలు రద్దు అయినందువల్ల పోటీల ముగింపు తేదీని ఒక రోజు పొడిగించారు.

ముగింపు ఉత్సవాలు అనుకున్న ప్రకారం ఆదివారం లేక సోమవారం జరుగుతాయి.

గెరిల్లాల కాల్పులలో చనిపోయిన ఇజ్రాయిల్ క్రీడాకారుల అంత్యక్రియల అనంతరం ఒలింపిక్ కమిటీ కార్యవర్గం సమావేశమయింది.

వెటర్నరీ విద్యార్థుల డిమాండ్లు

మంత్రి తిరస్కృతి

హైదరాబాద్, సెప్టెంబరు 6

సమ్మె చేస్తున్న తిరుపతి, రాజేంద్రనగర్ వెటర్నరీ విద్యార్థుల డిమాండ్లు న్యాయమైనవి కావని ఎందు చేతననగా వానిని ఆమోదిస్తే సాలీనా రు. 8 కోట్లుఖర్చు అవుతుందని నేడు శాసనసభలో శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు.

శ్రీయుతులు పేముల పల్లి శ్రీకృష్ణ, శ్రీనివాసులురెడ్డి సి. హెచ్. వరకుమాయనాయుడు తదితరుల సావధాన తీర్మానంపై మంత్రిపై ప్రకటన చేశారు

వారి ఐదు డిమాండ్లలో ఒకడిమాండ్‌ను అమలుపెట్టడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయగలదని, అది సమగ్ర పాలప్రాజెక్టులో వెటర్నరీ పట్టభద్రుల నియామకం, వి డి. ఓ. పోస్టులను వెటర్నరీ అసిస్టెంటుల కోటాను నెంపడం అని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో వెటర్నరీ పట్టభద్రులను నిరుద్యోగులుగా ఎవరూ లేరని, ఆంధ్ర ప్రాంతంలో 180 మంది వున్నారని, త్వరలో ఏర్పాడే ఖాళీలలో వారిని భర్తీచేయటం జరుగుతుందని మంత్రి చెప్పారు.

24 మంది వెటర్నరీ పట్టభద్రుల స్టాఫ్‌మెన్, కంపౌండర్ ఉద్యోగాలు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారనీ అయితే యింతవరకు వారి నియామకం జరుగలేదని మంత్రి చెప్పారు.

సమ్మెవల్ల తిరుపతి వెటర్నరీ కాలేజీ హాస్టలు మూసివేటం జరిగిందని సమ్మె విరమణ జరగ్గానే తిరిగి హాస్టలు తెరుస్తారని మంత్రి హామీ యిచ్చారు.

గుంటూరులో

4 కాలేజీల ముందు 12 మంది విద్యార్థుల నిరశనలు

విద్యా సంస్కరణలకోసం ఆందోళన

గుంటూరు, సెప్టెంబరు 6

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ రోజు ఉదయం గుంటూరులో 4 కళాశాల ముందు 12 మంది విద్యార్థులు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని, కుల మత తత్వాలను రెచ్చగొట్టే గురూస్తాల తయారుచేసే విద్యా విధానాన్ని తొలగించాలని, డొనేషన్ల వర్ధతిని రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు పై నినాదాలు వున్న బోర్డులను నిరశనం శిబిరాలవద్ద ఉంచారు

శిబిరాలను విద్యార్థి ఫెడరేషన్ నాయకులతో అలంకరించారు.

టి. జె. అండ్ పి. ఎస్. కాలేజీవద్ద ముగ్గురు విద్యార్థులు, హిందూ కళాశాలవద్ద ఇద్దరు, ఎస్. ఆర్. గవర్నమెంటు ఆయుర్వేదిక్ కాలేజీ ముందు నలుగురు, గవర్నమెంట్ పాలి టెక్నిక్ కాలేజీ ముందు ముగ్గురు రిలే నిరశనం ప్రారంభించారు.

పరిశ్రమల సలహా మండలి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6

కేంద్ర పరిశ్రమల సలహా మండలిని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది.

పారిశ్రామికాభివృద్ధి మంత్రి అధ్యక్షుడుగా గల 29 మంది సభ్యులుండే ఈ మండలి 2 సంవత్సరాలపాటు కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

వివిధ రంగాలకు చెందిన సభ్యులు వారి పేరిటగాని, వారి సంస్థ పేరిటగాని నియమించబడ్డారు.

జె. ఆర్. డి టాటా. యం ఎ చిదంబరమ్, భట్, యస్ ఏ. దాంగే, మహేష్ దేశాయ్. జి. రామానుజం: హోషింగ్, పార్థసారథి, డాక్టర్ ఖుస్రో, జి. రామచంద్రన్, ప్రొఫెసర్ చక్రవర్తి, శ్రీమతి కమల్‌అహ్మద్, హీరూ తదితర ప్రముఖులు ఈ మండలిలో వున్నారు.

తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవాలు

శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రకటన

నల్గొండ, సెప్టెంబరు 6

ఈ నెల 11వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా తెలంగాణా సాయుధపోరాటం రజతోత్సవాలు జరుగనున్నదృష్ట్యా, నల్గొండ జిల్లా కమ్యూనిస్టు పక్ష కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి యీ క్రింది ప్రకటన చేస్తున్నారు :

"తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవాల సందర్భంగా జిల్లాలో మన పార్టీశాఖలు, సభ్యులు వున్న ప్రతి గ్రామంలో సెప్టెంబరు 11 న కమ్యూనిస్టుపార్టీ జెండాలు ఎగరవేసి, పోరాట కాలంలో ప్రాణాలర్పించిన అమర వీరులకు తోరణ అర్పించాలి. వీలున్న ప్రతి గ్రామంలోనూ సభలు జరిపి తెలంగాణా సాయుధ పోరాట చరిత్రను వివరించాలని కోరుతున్నాను.

మాస్కోలో భారత్-సోవియట్ ప్రతినిధుల చర్చలు ప్రారంభం

మాస్కో, సెప్టెంబరు 6

భారత ఉపఖండంలో పరిస్థితిపై అభిప్రాయాలు తెలియచేసుకోవటం ద్వారా భారత్-సోవియట్ విదేశాంగ కార్యాలయ సంప్రతింపుల సమావేశాలు నిన్న యిక్కడ ప్రారంభమయ్యాయి.

భారతీయ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్ 1971 అక్టోబర్‌లో జరిగిన సమావేశానంతరం జరిగిన పరిణామాలను, ఉపఖండంలో సుస్థిరశాంతికి భారత దేశం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఉపవిదేశాంగ మంత్రి విక్టొలాయ్‌పీట్యూనిన్ నాయకత్వాన గల సోవియట్ ప్రతినిధి వర్గం భారతదేశ పైఖరి వల్ల సంతృప్తిని ప్రకటించినట్లు తెలుస్తున్నది

రెండుసమావేశాలు ఉపఖండంలో పరిస్థితిపై యీ రోజు సవివరమైన చర్చలు జరప వచ్చునని తెలుస్తున్నది. బహుశా శ్రీ టి. యన్. కౌల్ ఈ రోజు సోవియట్ ప్రధాన మంత్రి అలెక్సై కొసిగిన్‌ను కలుసుకుంటారు.

రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత పటిష్టవంతం చేసుకొనేందుకు తాము చేయగలిగినంత సోవియట్ యూనియన్ చేస్తుందని సమావేశ ప్రారంభంలో సోవియట్ ప్రతినిధి వర్గం తెలియచేసినట్లు తెలుస్తున్నది.

నిన్నటి చర్చలలో భారత ప్రతినిధి వర్గంలో శ్రీ టి. యన్. కౌల్‌తోపాటు భారత రాయబారి డాక్టర్ కె. యస్. షెల్వాంకర్, విదేశాంగశాఖ కార్యదర్శులు ఎ. పి. వెంకటేశ్వరన్, వి వరంబపే, భారత రాయబార కార్యాలయ మంత్రి ఎ. కె. దామోదరన్ కౌన్సిలర్ యస్. పి. పురుషోత్తంలున్నారు.

సోవియట్ ప్రతినిధి వర్గంలో విక్టొలినోతోపాటు సోవియట్ విదేశాంగశాఖ దక్షిణాసియా విభాగ అధిపతి ఎ. పొమిన్, భారత దేశంలో సోవియట్ రాయబారి యన్. యం. పెగోవ్ వున్నారు.

భారత్-సోవియట్ సంబంధాలలో విదేశాంగ కార్యాలయ సంప్రతింపుల సమావేశాలు ప్రతి సంవత్సరం జరుగుతాయి.

పరస్పరం ఆసక్తిగల అంశాలపైనా, అంతర్జాతీయ పరిస్థితులపైనా యీ సమావేశాలలో ప్రతినిధివర్గాలు అభిప్రాయాలను తెలియచేసుకుంటాయి.

ఈ సమావేశాలు యీ దాదాంతరంవరకు జరుగుతాయని భావిస్తున్నారు.

గుంటూరు మార్కెటింగ్ సొసైటీ ఎరువుల అమ్మకంపై దర్యాప్తు

హైదరాబాద్, సెప్టెంబరు 6

గుంటూరులోని జిల్లామార్కెటింగ్ సొసైటి రైతులకు కాకుండా ప్రైవేట్ వ్యాపారులకు ఎరువులు అమ్మినట్టు వచ్చిన ఆరోపణలపై సి. ఐ. డి. విచారణకు ఉత్తర్వు చేస్తామని, దర్యాప్తు నివేదిక అందిన తరువాత బాధ్యులయిన వారిపై తర్వాత తీసుకుంటామని సహకారశాఖమంత్రి శ్రీ వి. సుబ్బారావు చెప్పారు.

నేడు శాసనసభలో శ్రీ యన్ వెంకటరత్నం సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి పై విషయం చెప్పారు

ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఎరువుల విల్వలలో 2889 మెట్రిక్ టన్నులు, 687 కిలో గ్రాములు గుంటూరు సొసైటీ గోడౌన్‌లో వున్నాయని మంత్రి తెలిపారు.

ఆ ఎరువులను అమ్మివేయవలసిందిగా రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ జిల్లా సొసైటీని కోరింది. జిల్లాసొసైటీ బిజినెస్ మేనేజర్ ఆ ఎరువును సత్వరం అమ్మివేయవలసిందిగా గోడౌన్ కీపర్లకు ఉత్తర్వు చేశారు. 2889 మెట్రిక్ టన్నుల అమోనియా సల్ఫేట్‌లో 2 వేల టన్నులు అమ్మివేయబడింది. ఈ అమ్మకంలో రు 45 వేల మిగులు ఆదాయం వచ్చింది. కాబట్టి నష్టం అన్న ప్రసక్తిలేదని మంత్రి చెప్పారు.

అయితే యీ ఎరువును రైతులకు అమ్మలేక వ్యాపారులకు అమ్మారా అన్న విషయమై సి. ఐ. డి. దర్యాప్తుకు ఉత్తర్వు చేస్తామని శ్రీ సుబ్బారావు చెప్పారు.

మిసిల్స్ పుస్తకంలో మార్పులు చేశామన్న ఆరోపణ సరైనది కాదని ఆయన చెప్పారు.

రైల్వేలైన్ కార్యాలయాలు గుంతకల్‌కు మార్చాలి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి డిమాండ్

హైదరాబాదు, సెప్టెంబరు 6

గుంతకల్ - రేణిగుంట జంటమార్గం, గుంతకల్ - బెంగుళూరు బ్రాడ్ గేజ్ నిర్మాణానికి చెందిన ప్రధానమైన పని గుంతకల్ డివిజన్‌లో వున్నది కాబట్టి నిర్మాణానికి సంబంధించిన ప్రధాన కార్యాలయాన్ని గుంతకల్ డివిజన్‌కు మార్చాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నేడు డిమాండ్ చేసింది.

ఈ పనిలో ఉద్యోగులు స్థానికప్రజలకు ప్రాధాన్యత యివ్వాలనీ, దీనికి సంబంధించిన నియామకాలు గుంతకల్ డివిజన్ సూపరింటెండెంట్ ద్వారా జరగాలని డిమాండ్ చేసింది.

ఈ పని గుంతకల్ వైపునుండి ప్రారంభంకావాలని ఎండుచేతనగా కరువుపీడితమైన ఆ ప్రాంత ప్రజలకు పనులు దొరుకుతాయని సమితి తెలియచేసింది,

ప్రదేశ్ సమితి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగావుంది.

గుంతకల్ - రేణిగుంట బ్రాడ్ గేజ్‌ను జంటమార్గంగా మార్చడానికి, గుంతకల్ - బెంగుళూరు మీటర్‌గేజ్‌ను బ్రాడ్ గేజ్‌గా మార్చడానికి పని ప్రారంభించాలని రైల్వే బోర్డు నిర్ణయించింది.

గుంతకల్ - రేణిగుంట (బొంబాయి నుండి మద్రాసు లైను) జంట మార్గం పని మొత్తం గుంతకల్ డివిజన్‌లో వుంది. ఈ 200 మైళ్ళ పని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనంతపూర్, కడప, చిత్తూరు జిల్లాలలో వుంది.

బ్రాడ్‌గేజ్‌గా మార్చవలసిన గుంతకల్ - బెంగుళూరు 110 మైళ్ళలో 116 మైళ్ళ అనంతపూర్ జిల్లాలో వుంది. 60 మైళ్ళ మాత్రమే మైసూరురాష్ట్రంలో వుంది. గుంతకల్‌నుండి వాకాల. వయా ధర్మవరంమీటర్ గేజ్ అలాగే వుంచి గుంతకల్ నుంచి ధర్మ

(మిగతా 2 వ పేజీలో)

వెంటనే యూనివర్శిటీలకు బకాయిలు చెల్లించాలి

శాసనసభలో శ్రీ శ్రీకృష్ణ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబరు 6

యూనివర్శిటీలకుబకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇవ్వవలసిన ధనం ఇవ్వనందున విశ్వవిద్యాలయాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయన్నారు.

అంతకు ముందు శ్రీకృష్ణప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు. నాల్గవ ప్రణాళిక పథకం క్రింద ఉస్మానియాకు రు. 121,86,000, ఆంధ్ర యూనివర్శిటీకి రు. 10087361, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు. 47,12,289 అవసరముంటాయని యు. జి. సి. కోరిందన్నారు.

పై అంచనాలలో ప్రభుత్వం ఉస్మానియాకు రు. 12,7000 ఆంధ్ర విశ్వవిద్యాలయానికి 13,46000, వెంకటేశ్వరకు రు. 5,75000 రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి వస్తుంది రాష్ట్ర ప్రభుత్వం భరించవలసిన మొత్తం ధనంలో నేటివరకు ఉస్మానియాకు రు. 12,17,000, ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రు. 4 91,000, వెంకటేశ్వరకు రు.5,750,000 మాత్రమే యిచ్చామని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ శ్రీకృష్ణ మాట్లాడుతూ వకాలంలో ధనం విడుదల చేయకపోవడంవల్ల పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్లను అభివృద్ధి చేయడం సాధ్యమవడంలేదని అన్నారు

బకాయిలను విడుదల చేయడానికి ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

దేశంలో సాంకేతిక, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధికి కేంద్ర ప్రణాళిక పంపుంఒక పథకాన్ని రూపొందించి రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు పంపాము ప్రస్తుతం తీ పథకం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ డి. వెంకటేశం ప్రశ్నకు సమాధానమిస్తూ జూనియర్ కళాశాలలనుండి మాధ్యమిక విద్యనుపేరుచేసే అలోచన లేదన్నారు

24, 25 రాజ్యాంగ సవరణలపై రిట్ దరఖాస్తులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

రాజ్యాంగం 24, 25 సవరణలను కొట్టివేయవలసిందిగా కోరుతూ గనుల యజమానులు పిట్టకున్న రెండు రిట్ దరఖాస్తులను నేడు సుప్రీంకోర్టు అనుమతించింది.

24, 25 సవరణలను సవాలుచేస్తూ ఇంతకుముందు ఇరువురు మాజీ రాజాలు, కేరళలోని ఒక మత సంస్థ, ఒకప్రయివేటు పౌరుడు సుప్రీంకోర్టులో రిట్ దరఖాస్తులు వేశారు

ఆల్కహాల్, స్టైయిన్‌లెస్‌స్టీలు కోటాలను

దుర్వినియోగపరుస్తున్న సంస్థలకు లైసెన్సుల రద్దు

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 6

రాష్ట్రంలో ఆల్కహాల్ కోటాలను పొందుతూ దుర్వినియోగపరుస్తున్న 39 సంస్థలపైన, స్టైయిన్‌లెస్ స్టీల్ కోటాను దుర్వినియోగపరుస్తున్న 37 బూజతవు సంస్థలకు లైసెన్సులను రద్దు చేసేటట్టు నేటి శాసన సభలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

ఆల్కహాల్ లైసెన్సులు పొందిన 39 సంస్థలూ సంవత్సరానికి 15.6 లక్షల లీటర్ల ఆల్కహాల్‌ను ప్రధానంగా సుంచి పొందుతున్నాయి. స్టీలు కోటా అత్యమైన 37 సంస్థలూ సంవత్సరానికి 110 టన్నుల స్టీల్ కోటాను పొందుతున్నాయని మంత్రి తెలిపారు.

ఆల్కహాల్‌ను ఉపయోగించే సంస్థల్లో 11 క్వాలీ - గనర్నమెంటు అండర్ పేకింగ్ సంస్థలని మంత్రి ప్రకటించారు. ఇవన్నీ చిన్న, మధ్య తరగతి పరిశ్రమలుగా సాంకేతిక అభివృద్ధి శాఖ డైరెక్టర్ జనరల్ వద్ద రిజిస్టర్ చేయబడ్డందువల్ల వాటిపైన పర్యవేక్షణ కోలేదని మంత్రి చెప్పారు.

మిగతా 166 చిన్న తరగతి పరిశ్రమల్లో జరిపిన దర్యాప్తు వివరాలు ఇలా ఉన్నాయి: ఇంతవరకు 138 సంస్థలపైన దర్యాప్తు జరపడం జరిగింది. 87 సంస్థలు అనుమతిపొందినట్టు నిర్ధారింపబడ్డాయి. 39 సంస్థలు బోగస్ సంస్థలని తేలింది. వాటిని రద్దుచేయాలని సిఫార్సుచేయడం జరిగింది.

ఇంకా వివరంగా దర్యాప్తు, విచారణ జరిపి అన్ని విషయాల్లోను సవివరంగా నివేదిక సమర్పించవలసిన సంస్థలు 10 ఉన్నాయి. 20 సంస్థల నివేదిక అందవలసి వుంది.

సమ్మె 3 వ రోజుకు చేరిక

90 రైళ్ళు బంద్

మద్రాసు, సెప్టెంబరు 5

లోకోమోటివ్ సిబ్బంది సమ్మె పరిధంగా నేడు తిరుచ్చి, గుంతకల్, మైసూర్, డివిజన్లలో 90 రైళ్ళు ఎక్కడి కక్కడ బంద్ అయ్యాయి. మద్రాసు డివిజన్లో అధికారులు రెండు స్థానిక రైళ్ళను మాత్రమే నడవగలిగారు. సమ్మె నేటికి మూడవ రోజుకు చేరుకొన్నది.

రేపటి నుండి తిరిగి ప్రకటించబడేదాకా 10 ఎక్స్‌ప్రెస్ రైళ్ళను నిలిపివేస్తున్నట్లు దక్షిణ రైల్వే అధికారులు నేడు ప్రకటించారు.

బ్రిందావన్ ఎక్స్‌ప్రెస్, కేరళ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లను కూడా నేడు రద్దు చేశారు.

ఇది ఇలా వుండగా లోకోమోటివ్ సిబ్బంది సమ్మె మదురై రైల్వే డివిజన్‌కు కూడా వ్యాపించినట్లు రైల్వే వర్గికా ప్రకటన తెలియ జేసింది.

కొత్త బ్రాడ్‌గేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

తిరువనంతపురం, సెప్టెంబరు 6

తిరువనంతపురం - తిరువనంతపురంనుకలిపే కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్ నిర్మాణానికి ప్రధాని శ్రీమతి గాంధీ నేడు కన్యాకుమారి రైల్వేస్టేషన్‌వద్ద శంకుస్థాపన చేశారు.

తమిళనాడు ముఖ్యమంత్రి, కేరళ ముఖ్యమంత్రి, రైల్వే మంత్రి, రైల్వేబోర్డు చైర్మన్ ప్రభృతులు శంకుస్థాపన ఉత్సవానికి హాజరయ్యారు.

కార్మికశాఖఅధికారికి హోటల్ కార్మికుల మెమొరాండం

విజయవాడలో

విజయవాడ, సెప్టెంబరు 5

విజయవాడలోని వివిధ హోటళ్ళలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ నేటి మధ్యాహ్నం రీజనల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీ టి. గోపాలకృష్ణరావుకు హోటల్ కార్మికులు ప్రదర్శనగా వెళ్ళి మెమొరాండాన్ని సమర్పించారు.

కార్మికుల తరపున విజయవాడ హోటల్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ పెల్లంకి సుబ్బారావు కమిషనర్‌కు మెమొరాండం అందజేశారు.

వివిధ హోటళ్ళలో 8 గంటల పనిని అమలు జరపడంలేదని, అకారణంగా కార్మికులనువనిసుండి తొలగింపచేస్తున్నారని ఆ మెమొరాండంలో తెలిపారు.

అన్ని హోటళ్ళలోనూ చట్ట ప్రకారం హాజరు పట్టీని, వేతనాల పట్టీని అమలుజరపాలని, అకారణంగా పనినుండి తొలగించిన వారిని పనిలో పెట్టుకొనేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

తరువాత కార్మికులు ప్రదర్శనగా జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టరు కార్యాలయానికి వెళ్ళారు.

యూనియన్ ప్రతినిధులు శ్రీయుతులు పెల్లంకి సుబ్బారావు, లక్ష్మీనారాయణలు జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జగన్నాథరెడ్డిని కలుసుకొని అజంతా, గార్డెన్, నటరాజ్, దుర్గాభవన్ వగైరా హోటళ్ళలో ఉన్న అధ్వాన్నమైన పని పరిస్థితులను వివరించారు.

హాజరుపట్టీ, వేతనాల పట్టీలను అన్ని హోటళ్ళలోను సక్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకొంటానని జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టరు యూనియన్ ప్రతినిధులకు హామీ యిచ్చారు. (వి. వి.)

బ్రహ్మపుత్ర వరదలు

షిల్లాంగ్, సెప్టెంబర్ 5

బ్రహ్మపుత్ర వద్ద ప్రమాదపుటంచుల గుండకు రెండు సెంటీ మీటర్ల దాపున పెరుగుతున్నది.

కార్యాలయాలు

(1వ పేజీ తరువాయి)

వరం (60 మైళ్ళు) ఒక కొత్త బ్రాడ్‌గేజ్ లైను వేయవలసి వుంది. దర్శవరం నుండి బెంగుళూరు వరకు మాత్రం మీటర్‌గేజ్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చవలసిన పని మాత్రమే వుంటుంది.

ఈ రెండు పనులను పరిశీలించినచో పనిలో 80 శాతం గుంతకల్ డివిజన్‌లోనే చేయవలసివుంది. కాని దురదృష్టకరమైన విషయమేమంటే ఈ నిర్మాణానికి సంబంధించిన చీఫ్ ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసులు, ప్రధాన కార్యాలయాలు బెంగుళూరులో ఏర్పాటు చేయబడ్డాయి. పని మంజూరు అయినపుడు కనీసం ఒక ఆఫీసు అయినా గుంతకల్ డివిజన్‌లో తెరుస్తారని అనుకున్నారు. కాని ఆఫీసులన్నీ బెంగుళూరులోనే తెరవబడ్డాయి.

శ్రీ హనుమంతయ్యచే ప్రారంభోత్సవం చేయబడిన అనంతరం బెంగుళూరుపైపు నుండి పని ప్రారంభమైంది. ప్రధాన కార్యాలయం అక్కడ వస్తే పని ప్రారంభించి బెంగుళూరుకు చెందిన వారిని ఉద్యోగాలలో నియమిస్తూ గుంతకల్ డివిజన్‌లో తెరువబడుతున్న చిన్న చిన్న ఆఫీసులకు వారిని పంపుతున్నారు. అస్కర్లు (పూసులు), జీపు డ్రైవర్లు, క్లర్కులను కూడా బెంగుళూరు నుండి గుంతకల్‌కు పంపుతున్నారు. బెంగుళూరు ప్రధాన కార్యాలయం నుండి పంపిన వారికే ప్రాధాన్యత యివ్వాలని కేంద్ర కార్యాలయం తన ఆదేశంలో గల కార్యాలయాలన్నిటికీ పర్యుత్తరాలు పంపింది.

పనిలో ఎక్కువ భాగం ఆంధ్ర ప్రాంతంలో వుండడం, పని జరిగే ప్రాంతానికి చాలా దూరంలో బెంగుళూరులో ప్రధాన కార్యాలయాలు వుండుట విచారకరం. ఒక వాస్తవం ప్రజల దృష్టికి తేవలసివుంది. విజయవాడ-మద్రాసు రైల్వే లైను విద్యుదీకరణ పని మందగించి అయింది. దీనిలో 90 శాతం పని ఆంధ్రప్రాంతంలో వున్నప్పటికి విద్యుదీకరణప్రాజెక్టు ఆఫీసును మద్రాసులో వుంచాలని నిర్ణయించారు. ఆందోళన జరిగిన తరువాత ఆ ప్రాజెక్టు ఆఫీసును సరియైన స్థానమైన విజయవాడకు మార్చడంజరిగింది.

బెంగుళూరునుండి పని ప్రారంభమైంది. సిబ్బంది నియామకంకూడా బెంగుళూరు నుండే జరుగుతున్నది. పనిపూర్తి అయ్యే సమయానికి మొత్తం సిబ్బంది, కార్మికులను కూడా గుంతకల్ వైపుకు మార్చడం జరుగుతుంది. ఈ విధంగా స్థానిక ప్రజలకు ఉద్యోగావకాశాలు పూర్తిగా మృగ్యమైతాయి.

ఈ పని పూర్తిఅయినతరువాత గుంతకల్ డివిజన్‌లో ఎర్రదే శాఖలో ఇప్పుడు నిమమించబడిన వారికే మొదటి ప్రాధాన్యత లభిస్తుంది ఈ విధంగా స్థానిక ప్రజలకు ఉద్యోగావకాశాలుపూర్తిగాలేకుండా పోతాయి.

ఒకటి, రెండు, మూడు తరగతులకు చెందిన ఉద్యోగులలో మెజారిటీ యిదివరకే ఇతర రాష్ట్రాలకు చెందినవారికి వుంది. ఇప్పుడు ఈ నిర్ణయాలవల్ల నాలుగవ తరగతి ఉద్యోగాలలో కూడా ఇతర రాష్ట్రాల వారికి ఎక్కువ అవకాశాలు లభిస్తాయి.

రాజస్థాన్ ఎడారుల తరువాత కరువుకు పేరుమోసిన ప్రాంతం రాయలసీమ జిల్లాలే. రాయలసీమలో వున్న ఏకైక పరిశ్రమ రైల్వేలు మాత్రమే. మైసూరులో వున్నట్లుగా, రాయలసీమలో ఒక రైల్వేలు తప్ప, యితర పరిశ్రమలు లేవు

లాంచీలద్వారా పొగనారు రవాణాకు అనుమతి

హైదరాబాద్, సెప్టెంబరు 6

రాజమండ్రినుంచి ఇతర ప్రాంతాలకు పొగనారు రవాణాచేసేందుకు రాత్రిపూట లాంచీలు, స్టీమరు తిరగడాన్ని అనుమతిస్తామని ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీ బి. మల్లికార్జునరావు సావధాన తీర్మానంపై ప్రకటనచేస్తూ, కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ వి. కృష్ణ, శ్రీ రజబ్ అలీలు ఈ విషయంపై ఇదివరకే తమకు మెమొరాండం ఇచ్చారని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయంపై చీఫ్ ఇంజనీరుతో చర్చించి 10 వ తేదీనాటికి ఉత్తరువు జారీ చేస్తామని ఆయన తెలిపారు.

రాత్రిపూట గోదావరిపై ప్రయాణాలు జరుగుతాయన్న భయంలో గత ఏడాది ఇందుకు అనుమతించలేదని చెప్పారు.

తర్వాత శ్రీయుతులు శ్రీకృష్ణ, రజబ్ అలీ, మల్లికార్జునరావు, ఎ. హనుమంతరావు ప్రసంగిస్తూ ఉత్తరువులు జారీ చేయడంలో ఆలస్యమైతే రైతులకు నష్టం జరుగుతుందని చెప్పారు.

బూ పరిమితి బిల్లుకు శాసనసభ ఆమోదం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 5

ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల బిల్లును నేటి రాత్రి 10-30 కు రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

మిగులు భూమిని పేదలకు ఉచితంగా పంచాలన్న డిమాండ్‌ను ముఖ్యమంత్రి తిరస్కరించినందుకు నిరసనగా కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు తదితర ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

కమ్యూనిస్టు సభ్యులు చేసిన ఒక సవరణను మాత్రం సభ ఆమోదించింది. కొన్ని సవరణలను ముఖ్యమంత్రిసూత్రప్రాయంగా అంగీకరించారు.

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 7 సవరణలను సభ ఆమోదించింది.

ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన 143 సవరణలలోను ఒక్కటి మినహా మిగతా 142 సవరణలను సభ తిరస్కరించడంగాని, ఉపసంహరించుకోవడంగాని జరిగింది.

ముఖ్యమంత్రి ప్రతిపాదించిన 7 సవరణలలో ఒకటిలంకలు, ఉగిడి భూముల గరిష్ట పరిమితిని 27 ఎకరాలకు, కొబ్బరి తోటలను 30 ఎకరాలకు, ద్రాక్ష తోటలను 27 ఎకరాలకు గరిష్ట పరిమితులు పెంచడానికి సంబంధించినవి. మెట్ట కనిష్ట పరిమితిని 35 నుండి 38 ఎకరాలకు పెంచడం రెండవ సవరణ. మరి 4 సవరణలు బిల్లులోని క్లాజులను వివరించేవి

7 వ సవరణ ఒకటవ ప్రకరణంలో వివరణను తొలగించేది.

మిగులు భూములను ఉచితంగా పంపిణీ చేయాలని కమ్యూనిస్టు తదితర ప్రతిపక్ష సభ్యులు చేసిన డిమాండ్‌ను ముఖ్యమంత్రి తిరస్కరించారు.

అయితే కనీసం పేదలకు మిగులుభూమి పంపకం చేసిన అనంతరం వారినుండి వసూలుచేసే మొత్తాన్ని 10 సంవత్సరాల గడువులోగాక 15 సంవత్సరాలలో వసూలు చేయాలని శ్రీయుతులు మందపాటి నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ (కమ్యూ) చేసిన సవరణను సభ ఆమోదించింది.

పాలీనా 12 వెలరూపాయలఆదాయంవచ్చే కుటుంబానికిగాని, వ్యక్తికిగాని వ్యవసాయ సంబంధమైన ఆస్తిఉండరాదని శ్రీయుతులు వంకా సత్యనారాయణ, నాగిరెడ్డి ప్రతిపాదించిన సవరణను ముఖ్యమంత్రి మాత్ర ప్రాయంగా ఆమోదించారు.

ముఖ్యమంత్రి: మీరిప్పుడు దిగ్బంధనం చేయకండి.

శ్రీ వంకా: మేంకాదు, మీ పక్షం వారే చేస్తున్నారు. మీరుతారి పోతున్నారు. వచ్చే డిసెంబర్ లోగా భర్యలు తీసుకుంటారా?

ముఖ్యమంత్రి ఆలోచించి సకాలంలో భర్యలు గైకొంటాం.

ఇదిదేశమంతటా ఒకే విధంగా ఉండాలనే అభిప్రాయం ఉందనీ ఈ విషయం కేంద్రానికి రాస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

"విభిందన తేవడానికి ఇది సమయం కాదు. మీరు పేచి ఉండండి" అని సలహా ఇచ్చారు.

మిగులు భూమి పంపిణీచేయబడ్డ పేదల నుండి మొత్తాల వేకరణను, కరువులు వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడితే ఆ సంవత్సరం వాయిదా వేయాలని శ్రీ నాగిరెడ్డి చేసిన సూచనను ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా ఆమోదించారు.

విభిందనలను రూపొందించేటప్పుడు ఇవి పరిశీలిస్తామన్నారు. మతసంస్థలు, ట్రస్టులు, విద్యాసంస్థలకు భూములు ఉండకూడదని శ్రీయుతులు నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ సవరణను కూడా ముఖ్యమంత్రి సూత్రప్రాయంగా ఆమోదించారు.

ఈ గరిష్ట పరిమితి విధించాక కూడా ఆ సంస్థలకు స్వంత భూములు ఉండటం న్యాయంకాదు. అయితే వాటికి ప్రత్యామ్నాయ ఆదాయాలను అన్వేషించాలి. అందుకు పట్టాలను మార్చాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

బిల్లు చివరి పఠనాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెడుతూ ఇది విప్లవాత్మకమైన పరిణామాలను తెస్తుందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగాను భవిష్యత్ పురోభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తెచ్చిన బిల్లు అని చెప్పారు.

అందరి సహకారంతో నాలుగు లేక 6 నెలల్లో బిల్లును అమలు జరుపుతామన్నారు.

శ్రీ కృష్ణ: ఈ బిల్లు 1961 బిల్లుకన్నా మెరుగు అయితే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మాత్రంలేదు నిన్నరాత్రే గనక ఈ బిల్లు ఆమోదించండివుంటే నేడుప్రవేశపెట్టిన రెండు రాయితీలు భూస్వాములకు లభించి వుండేవికావు మాజీ ఉపముఖ్యమంత్రి మరణించడం వల్ల బిల్లు ఆమోదం ఒక రోజు ఆలస్యం కావడంతో ఈ రాయితీలు వచ్చాయి. స్వాధీనం చేసుకున్నమిగులు భూములకు చెల్లించే నష్టపరిహారం పెంచినట్లయితే ఈ బిల్లును 1961 బిల్లుకంటే పదుతుంది.

బిల్లును సక్రమంగా అమలు జరుపకపోతే ప్రయోజనం ఉండదన్నారు.

నష్టపరిహారం పెంచాలని శ్రీయుతులు కె. రంగారావు, శ్రీనివాసులురెడ్డి, రత్న సభాపతులు ప్రవేశపెట్టిన సవరణను సభ తిరస్కరించింది

వ్యవసాయానికి, వ్యవసాయ అనుబంధ ప్రయోజనాలకు, ఇతర సంస్థలకు ఎంపికచేసే మిగులుభూమిని ఉచితంగా యివ్వాలని కమ్యూనిస్టు పార్టీసభ్యులు, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్, ఎస్. డి. ఎఫ్ సభ్యులు పేర్వేరు సవరణలు ప్రవేశపెట్టారు. ఆ సవరణలు అమోదించాలని గట్టిగా పట్టుబట్టారు.

మిగులుభూమి పంచిన అనంతరం వ్యవసాయం చేసుకొనేందుకు పేదలకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయ్యాల్సిందిపోయింది పేదల నుండి వసూలు చేయడం అన్యాయం అని కమ్యూనిస్టు సభ్యులు చెప్పారు. పేదల నుండి డబ్బు వసూలు చేయడం అంటే, ఆ డబ్బుకోసం పేదలు భూస్వాముల వద్దకు వెడతారు. ఆ విధంగా వారు తాము పొందిన భూమిని తిరిగి పోగొట్టుకునే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు.

అయితే ముఖ్యమంత్రి పేదల నుండి వసూలుచేసేది కొద్దిగా మాత్రమే ఉంటుందని వారికి భారం గాదోదని అన్నారు.

వాకౌట్

తమ సవరణను ముఖ్యమంత్రి తిరస్కరించినందుకు నిరసనగా శ్రీ వేమురపల్లి శ్రీకృష్ణ నాయకత్వాన కమ్యూనిస్టుసభ్యులు. శ్రీనివాసులురెడ్డి నాయకత్వాన ఎస్. డి. ఎఫ్. సభ్యులు, పి. డి. సభ్యుడు శ్రీ హనుమంతరావు, మార్క్సిస్టుసభ్యుడు శ్రీఓంకార్. ఇండిపెండెంటు సభ్యులు శ్రీ సి. వి. కె. రావు, శ్రీ జనార్దనరెడ్డిలు వాకౌట్ చేశారు.

ఇలా ఉండగా మజ్లిస్ సభ్యుడు ముఖ్యమంత్రి మత దృష్టితో వ్యవహరిస్తున్నారని ఆరోపించడంతో సభలో గందరగోళం ఏర్పడింది కాంగ్రెస్ సభ్యులు విరసనగా గట్టిగా కేకలు పెట్టారు.

మార్క్సిస్టు సభ్యునితో వివాదం

కాంగ్రెస్‌వారి సవరణలను కొన్నిటిని కమ్యూనిస్టు సభ్యులు బలపరుస్తున్నందున తాను కమ్యూనిస్టు సభ్యుల సవరణలను వ్యతిరేకిస్తున్నానని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకార్, అనడంతో కమ్యూనిస్టునాయకులు శ్రీశ్రీకృష్ణ, శ్రీ వంకా ప్రభృతులు వెంటనేలేచి అనేక సందర్భాలలో వచ్చి అభివృద్ధివిరోధులకు శ్రీ ఓంకార్ ఇదివరలో ఓటు వేశారని అంతకన్న ఇది సయమేనని గట్టిగా తగు సమాధానమిచ్చారు.

17 మంది టీచర్లకు సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

విజయవాడ, సెప్టెంబరు 5

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నేటి సాయంత్రం మాంటిస్సోరి హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో 17 మంది ఉపాధ్యాయులను ఉత్తమశ్రేణి ఉపాధ్యాయులుగాను, 4 గురు దాతలను సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షోపన్యాసమిస్తూ ఉపాధ్యాయుల సంక్షేమనిధికి కేటాయించిన రు. 6 లక్షలు చాల స్వల్పమని, ఇంకా దానిని పెంచవలసిన అవసరం ఉందని అన్నారు.

భావి భారత పౌరులను రూపొందించేది ఉపాధ్యాయులేనన్న విషయాన్ని మరువకూడదని, దేశానికి వెన్నెముక లాంటి వారైన ఉపాధ్యాయులవల్ల నిర్లక్ష్యం వహించకూడదని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రారంభిస్తూ జిల్లాలోని ఉపాధ్యాయులకు గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించాలని తద్వారా ముగానిలనివార్యకారణాలవలన సాధ్యంకాలేదని అన్నారు.

ఉపాధ్యాయులను దారలో ఆదుకునేందుకు వీలుగా జిల్లాలోనే సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని అన్నారు.

ఇంకా ఎక్కువగా ఉన్నత పాఠశాలలను, ప్రారంభించడానికి దాతలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు

తరువాత శ్రీయుతులు ఎస్. వెంకటస్వామి (నెల్లూరు ఎస్. ఇ. ఓ), కొల్లూరి కోటేశ్వరరావు (శాసనమండలి సభ్యులు), పి. శ్రీరామమూర్తి (ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్) ప్రసంగించారు.

సభ ప్రారంభంలో జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. యం. సుగుణ అతిథులకు స్వాగతం చెప్పారు.

పాఠశాలల గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. శ్రీనివాస అయ్యంగార్ వందన సమర్పణ చేశారు.

సన్మానింపబడిన 17 మంది ఉపాధ్యాయులలోని ఎక్కువమంది ప్రధానోపాధ్యాయులు. క్రమశిక్షణ, పఠనాలు, పాఠశాలల మెరుగుదల విషయాలను పరిగణనలోకి తీసుకొని 17 మంది ఉపాధ్యాయులను సన్మానించడానికి జిల్లా ఉత్సవ కమిటీ నిర్ణయించిన ప్రకారంగా నేటి కార్యక్రమం జరిగింది. (వి. వి)

ఖమ్మంలో జూనియర్ కాలేజీ స్థాపనకు ముఖ్యమంత్రి తిరస్కృతి

హైదరాబాదు, సెప్టెంబరు 6

ఖమ్మంలోని డిగ్రీ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యార్థులను చేర్చుకొనే అవకాశం ఉన్న దృష్ట్యా జూనియర్ కళాశాలను స్థాపించవసరంలేదని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

నేడు శాసనసభలో శ్రీయుతులు మహ్మద్ రజబ్ అలీ, చేకూరి కాశయ్య ప్రభృతులు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై ప్రకటన గావిస్తూ ముఖ్యమంత్రి యీ విషయం తెలిపారు.

తొలత కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రజబ్ అలీ ప్రసంగిస్తూ జిలాకేంద్రమైన ఖమ్మంలో జూనియర్ కాలేజీ లేకపోవడం బాధనీయం

ఈ ఏడాది వివిధ హైస్కూళ్ళలో 600 మంది 10 వ తరగతిలో ఉత్తీర్ణులైతే వారికి ఇంటర్మీడియట్‌లో చేరేఅవకాశం దొరకడం లేదు. కేవలం 150 మందిని డిగ్రీకాలేజీలోని ఇంటర్మీడియెట్ సెక్షన్లో చేర్చుకొన్నారు. మిగతా వారి భవిష్యత్తు అంధకార బంధురంగా వుంది" అని రజబ్ అలీ అన్నారు.

దీనిపై ముఖ్యమంత్రి ప్రకటన చేస్తూ, ఖమ్మంలోని ప్రభుత్వ కళాశాలలో మహిళల కళాశాల పురుషుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ సెక్షన్లలో మరి 200 ల మందిని చేర్చుటనే అవకాశం ఉందని అన్నారు. అందరికీ సీట్లు దొరుకుతాయనీ, అవసరమైతే కొన్ని అదనపు సెక్షన్లు ప్రారంభించ వచ్చునని అన్నారు.

కొత్తగా జూనియర్ కాలేజీ స్థాపన వ్యయంలో కూడుకొన్న వ్యవహారమనీ, ఆ అవసరం లేకుండానే ప్రత్యామ్నాయ ఏర్పాటులేనీ, చదువుకొనేవారికి అవకాశం కల్పించవచ్చునన్నారు.

సీటి ఎద్దడి

విశాఖ సమీపంలోని పారిశ్రామిక కాలనీలో ఉన్న రెండు మంచినీటి బోరింగు పంపులూ బాగుచేయించనందువల్ల కాలనీలో విపరీతమైన సీటి ఎద్దడి ఉందని శ్రీసన్యాసిరావు సావధాన తీర్మానం తీసుకొన్నారు.

దానిపై వెంటనే ప్రకటనచేస్తూ, పరిస్థితిని చక్కబరచడానికి వెంటనే ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును పంపుతామని ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డిఅన్నారు.

సగం బకాయిల చెల్లింపుకు మంత్రి అంగీకారం

శ్రీ వై. వి. కృష్ణారావు విజ్ఞప్తిపై

హైదరాబాదు, సెప్టెంబరు 5

గత 8 నెలలుగా జీతాలులేని నరసాపురం ఉపాధ్యాయులకు కనీసం నాలుగు నెలల వేతనాలనైనా ప్రస్తుతం యిప్పించాల్సిందిగా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు చేసిన విజ్ఞప్తిని నేడు శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ భట్టంశ్రీరామమూర్తి అంగీకరించారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే ఈ విషయాన్ని శ్రీ కృష్ణారావు ప్రస్తావించారు.

గత 8 నెలలుగా వేతనాలు యివ్వకపోవడంతో ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారని, చివరకు భిక్షాటనం కూడా ప్రారంభించారని తెలిపారు. ఉపాధ్యాయుల ఆందోళనను బలపరుస్తూ పట్టణంలో ఒక రోజు హర్తాళ్ కూడా జరిగిందని శ్రీ వై. వి. కృష్ణారావు తెలిపారు.

నిధుల కొరతవల్ల మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించలేదని శ్రీ భట్టం శ్రీరామమూర్తి తెలిపారు.

ఒకటి రెండు రోజులలో కనీసం నాలుగు మాసాల వేతనాలైనా ఇచ్చేట్లు చూడవల్సిందిగా శ్రీ కృష్ణారావు కోరారు. సభాధ్యక్షులు శ్రీ తోట రామస్వామి కూడా ఉపాధ్యాయులకు కనీసం 4 నెలల వేతనాలను తక్షణమే యివ్వాల్సిందిగా కోరారు. ఇందుకు మంత్రి అంగీకరించారు.

రాజస్థాన్ వైద్య విద్యార్థుల సమ్మె

పరిష్కారానికి ప్రిన్సిపాల్ ప్రయత్నం విఫలం

జైపూర్, సెప్టెంబరు 5

గత 18 రోజులుగా వైద్య విద్యార్థులు సాగిస్తున్న సమ్మెను పరిష్కరించడానికిగాను మార్గాల నన్వేషించేందుకు స్థానిక ఎస్. ఎం. ఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కొంత మంది ప్రొఫెసర్లతో కలిసి రాజస్థాన్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ హరిదేవ్‌జోషీని కలుసుకొని చర్చించారు.

మంత్రి మంతనాలు

సమ్మెను ఉపసంహరించడం జరిగితేనే కాని విద్యార్థులతో సంభాషణలకు దిగేదిలేదని ప్రిన్సిపాల్‌తో చర్చల అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ మంత్రి జోషీఅన్నారు.

స్టైపండులను పెంచాలనీ, నిరుద్యోగ డాక్టర్లకు ఉపాధి చూపించాలనీ, ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించాలనీ డిమాండ్ చేస్తూ వైద్య విద్యార్థులు నిరవధిక సమ్మె చేస్తున్నారని మంత్రి తెలిపారు

పొగాకు కొనుగోలు మాత్రమే మా లక్ష్యమైనప్పుడు

పొగాకు కొనడం, అమ్మటం మా వ్యాపారం. కాని కొత్త ప్రదేశాలను పొగాకు పంట క్రింద తీసుకురావటానికి సహాయపడ్డాము. దేనికి?

పొగాకు పరిశ్రమ అభివృద్ధికోసమై చేసిన దీర్ఘకాల పథకాలు అమలుపర్చుటకోసం.

భవిష్యత్తును గూర్చి ఆలోచించటం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తాము. నాగార్జునసాగర్ ఆనకట్టవలన ఆంధ్ర ప్రదేశ్‌లో పొగాకు పండిస్తున్న భూములలో కొంత భాగం యిక నీరుపెట్టి పండించే ఆహార ధాన్యాల పరమ అవుతుంది.

ఈ లోటును పూర్తి చేయటానికి పొగాకు పండించే యితర ప్రదేశాలను అన్వేషించాలి. విదేశీయ కాతాదారుల అభిరుచులలో యీ లోపల వచ్చిన మార్పుల దృష్ట్యా, వేరే రకమైన భూములలోను, వాతావరణ పరిస్థితులలోను పొగాకు పండించవలసి వస్తుంది.

కొత్త ప్రదేశాలలో విస్తరణ చేస్తూ, సరికొత్త వ్యవసాయిక పద్ధతులను యీ పొగాకు పండించుటకై ప్రవేశపెట్టాలి. రైతులకు కొత్తదైన యీ పంటను పండించటం కోసం శిక్షణ యివ్వవలసి ఉంటుంది. ఈ ఎత్తులో జరిగే అభివృద్ధి పథకం కోసం ఎంతో మంది కర్మచారులు కావాలి. వీరు, హనూమ్‌రూలో మేము నిర్వహించే విద్యాలయములో తయారౌతారు. మేము యిప్పటిదాకా సాధించినది ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాలలోను, మైసూరులో కొన్ని ప్రాంతములలోను సాధించగలిగినవి గణనీయమైనవి. ఎగుమతి చేయబడు రెండు రకాలు—ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా పొగాకు, బైరు-బర్లీ, మరియు నాటు పొగాకు మేము అభివృద్ధి చేసిన రకాలలో ఉన్నాయి. సమస్యలను మొదలంట పరిశోధించువారు-ఒకరు-కావాలి-మరి,

కొత్త ప్రదేశాలలో పొగాకు పండించటానికి మేము ఎందుకు ప్రోత్సహిస్తున్నాము?

ఐ ఎల్ టి డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి—పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

U-LC-9 TEL

సినిమా

'బంగారు మనసులు' చిత్రంలో జమున, రాజసులోచన

'కలవారికుటుంబం' చిత్రంలో సుమ, రేలంగి

బంగారు మనసులు

శ్రీమతి జమున కథానాయికగా దర్శక నిర్మాత కె. యస్. రెడ్డి, కె. ఎస్. ఆర్. పిక్చర్స్ పతాకం క్రింద నిర్మిస్తున్న ద్వితీయ చిత్రం 'బంగారు మనసులు' మొదటి షెడ్యూలులో అరు రీళ్ళకు పైగా తయారయింది.

చిత్రసీమలో రౌండర్ హీరోగా ప్రవేశించిన చివరకు విలన్‌గా స్థిరపడిన సత్యనారాయణ ఈ చిత్రంలో వ్యక్తిగత విషయాలకన్నా ధర్మ నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి, ధర్మ నిర్వహణలో ఎన్ని కష్టనష్టాలు సంభవించినా సహించే ఉత్తముడయిన డాక్టరుగా ఒక కొత్తరకపు పాత్రను పోషించడం విశేషం.

తన స్వార్థంకోసం ఎదుటి వారి జీవితాలు గడిపోవడం కన్న హీనంగా ఎంచి వారిని అష్టకష్టాలు పాల్జేసే "శాంత" పాత్రను రాజసులోచన పోషిస్తున్నది.

మా గోపి అనే నూతన హాస్యనటుణ్ణి కూడా ఈ చిత్రం వెండితెరకు పరిచయం చెయ్యబోతున్నది.

కృష్ణమోహన్ రాసిన నవల 'శోభరాణి' ఆధారంగా నిర్మింపబడుతున్న ఈ చిత్రంలో ఇంకా రామకృష్ణ, చంద్రమోహన్, మీనాకుమారి, ఛాయాదేవి, దేవిగౌరి మున్నగువారు నటిస్తున్నారు.

డా. ఏ. నారాయణరెడ్డి పాటలకు సంగీత దర్శకులు శ్రీ సత్యం సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం ఆంధ్రలో లక్ష్మీనారాయణ పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది

'భక్తతుకారాం'

అంజలి పిక్చర్స్ కంబైన్స్ వారి 'భక్తతుకారాం' ఈస్టుమన్‌కలర్ చిత్రం - రెండవ షూటింగ్ షెడ్యూలు హైదరాబాదు పారిస్ టుడియోలో జూలై 15 నుండి 22వరకు ఐహినాబాయి భవనం సెట్‌లో జరిగింది. ఆర్ట్ డైరెక్టర్ జి. వి. సుబ్బారావు కళానైపుణ్యంలో అతి సుందరంగా నిర్మింపబడినదీ సెట్టింగ్. ఐహినాబాయిగా కుమారి కాంచన ఈ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నది. తుకారాంగా నాగేశ్వరరావు, ముందాజీ పండితువిగా నాగభూషణం, అతని శిష్యులు నంది, వరహంగా సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, నీకోజీగా భానుప్రకాష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు నృత్యాలను కూడ చిత్రీకరించారు. సి. నారాయణరెడ్డి రచించిన మాల్కోస్‌రాగంలో దాజీ కూర్చబడిన — 'సరిసరి— నీ వగలు తెలిసెర గడవరి' అనే నృత్య గీతికను, 'పూజకు వేళాయెరా, అనే హిందుస్తానీ కాఫీ-ఫీలు-భాగేశ్రీ-హిండోల్, రాగమాలికలతో కూర్చబడిన అను నిమిషముల నృత్య గీతికను నృత్య దర్శకుడు హీరాలాల్, నృత్య దర్శకత్వంలో అతి ఆకర్షణీయంగా దర్శకుడు మధుసూదనరావు చిత్రీకరించారు.

నాగేశ్వరరావు, అంజలీదేవి, నాగభూషణం, గుమ్మడి (గెస్టు) సాక్షి రంగారావు శ్రీరంజని, మాస్టర్ రాము, బేబి శ్రీదేవి, అతిథి నటుడు శివాజీగణేశన్ ప్రముఖపాత్ర చత్రపతి శివాజీగా అగుపిస్తారు.

ప్రముఖ నటి కుమారి కాంచన ఒక ప్రముఖ పాత్ర నిర్వహిస్తోంది.

సంభాషణలు వీటూరి, పాటలు: ఆత్రేయ, కృష్ణశాస్త్రి, నారాయణరెడ్డి, దాశరథి, సంగీతం ఆదినారాయణరావు, కెమెరా: పి. యస్. ఆర్. స్వామి, కూర్పు ప్రకాశం, కళ: జి. వి. సుబ్బారావు, వాలి, నృత్యాలు: హీరాలాల్, అసోసియేట్ డైరెక్టర్ జి. సి. శేఖర్, దర్శకుడు వి మధుసూధనరావు, విడుదల లక్ష్మీఫిలింస్.

'సవాలుకు సవాలు' చిత్రంలో జయలలిత

"సవాలుకు సవాల్"

రావు బహద్దూర్ బలరామయ్య, తన రెండవ కొడుకైన రాము అనుకోని ఆకస్మిక సంఘటనవల్ల అనాథగా సృష్టించబడి జైలుపాలు కావటంతో, తన పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లకుండా తనకు ఒకడే కొడుకని అబద్ధమాడి, పెద్దకొడుకైన సోముకు, అనుకోకుండా తటస్థపడ్డ ఒకనాటి స్నేహితుడైన సుందరం కూతురు లీలకు వివాహం జరిపాడు.

సుందరంకూడా రెండవ కుమార్తె మీనా ప్రేమించినవాడ్ని నమ్మి కీలం కోల్పోయి ఇల్లు వదలి వెళ్ళిపోవటంతో, ఆమెను తన కూతురని చెప్పుకోలేక తనకూ ఒకే కూతురని అసత్యమాడి స్నేహితుడైన ఇంధ్రామయ్యతో వియ్యమందాడు.

జైలు నుండి విడుదలైన రాము విరవరాదనని నిరూపించుకొనేంతవరకు ఇంటి ముఖం చూడనని ప్రతిజ్ఞచేసి తనను జైలుపాలు గావించిన దొంగల ముఠాలో తలపడ్డాడు.

కీలం కోల్పోయి నమ్మినప్రియుడ్ని వెతుకుతూ యిల్లువదలిన మీనా క్రిస్టియన్ మదర్ సంరక్షణలో వండంటి బిడ్డను ప్రసవించి, తన ప్రియుడు భయంకరమైన విషవలయంలో చిక్కుకున్నాడని తెలుసుకొని బిడ్డను క్రిస్టియన్ మదర్‌కు అప్పగించి ప్రియుని రక్షణార్థమై అకలిగొన్న ఆడ సింహంలా విజృంభించి భయంకర విషవలయంలో ప్రవేశించి అక్కడి వ్యక్తులను జీ కొంది.

పెద్దలు జరిపిన వివాహాన్ని అనందమయం చేసుకోలేని సోము తన భార్య లీల శీలాన్ని శంకించాడు.

ఇంకెన్నో ఇటువంటి సంఘటనలతో, కుటుంబ గాథను ఇతివృత్తంగా తీసుకొని నిర్మించిన చిత్రం 'సవాలుకు సవాల్' లో లీల, మీనాలుగా విజయలలిత, రాము గా- జయశంకర్, సోముగా మేజర్ సుందర్‌రాజన్ నటించారు. త్వరలో విశాలాంధ్ర అంతటా విడుదల కాబోతున్న యీ చిత్రంలో యింకా నాగేష్, రామదాసు, హరం, షణ్ముఖ్, శ్రీ విద్య మున్నగువారు నటించారు.

దర్శకత్వం, కెమెరా: హెచ్. యస్. వేణు, మాటలు-పాటలు: గోపి, సంగీతం: యం. పూర్ణచంద్రరావు, ఫైట్స్: పి. సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, వి వసంత, యస్. పి. బాలసుబ్రహ్మణ్యము, పి. ఎ. పి. రాజ్, నూతన గాయకుడు: ప్రొడక్షన్ కంట్రోలర్స్: నారాయణ, సాంబశివరావు, వెంకటయ్య.

నిర్మాతలు: టి. బాలకోటయ్య, వి, వెంకటేశ్వర్లు.

చిత్రసమీక్ష:

ఇల్లు - ఇల్లాలు

జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు మనస్సు గాయపడితే మగవాడు దురలవాట్లకు బానిస అవుతాడు. అతణ్ణి అదుపులో పెట్టి మంచి మార్గానికి త్రిప్పగలిగిన స్త్రీ ఉత్తమ యిల్లాలనిపించుకుంటుంది. నందినీ పిలిమ్స్ "ఇల్లు-ఇల్లాలు" చిత్రంలో నాటిలేని పేటి యిల్లాలుగా వాణిశ్రీ అద్వితీయంగా నటించింది

ఇతర పాత్రలలో కృష్ణ, గుమ్మడి, రాజబాబు కృష్ణంరాజు, సూర్యకాంతం, రమాప్రభ, లీలారాణి లక్ష్మీకాంతమ్మ, పొట్టి ప్రసాద్, సువాసు, బేబీ లత, కె. వి. వలం, కె కె శర్మ, మరియు కాంతారావు, నాగభూషణం కనిపిస్తారు.

కె. సుబ్బిరెడ్డి సమర్పించే ఈ చిత్రానికి దర్శకుడు: పి చంద్రశేఖరరెడ్డి.

కథ: పి. మాలతీదేవి, మాటలు: ఆరుద్ర, అప్పలాచార్య, సంగీతం: కె. వి. మహదేవన్, ఛాయ: సుబదేవ్. నిర్వహణ పి. వి రమణయ్య, నిర్మాతలు: ఎన్. సుబ్బరాయుడు, కె. ఎ. రామసుబ్బయ్య, కో ప్రొడ్యూసర్సు: యస్ బాలసుబ్బిరెడ్డి. జి తత్వయ్య.

దాదాపు పూర్తికావచ్చిన ఈ చిత్రాన్ని నిర్మాతలు దసరాకు విడుదలచేయనున్నారు.

'యూర్ మేరా' చిత్రంలో జితేంద్ర, రాఖీ

చిత్రసమీక్ష

ఫేంటాస్టిక్ 3 సూపర్ మెన్

(దేవాంతక నరాంతక కాలాంతకులు)

మ్యాజిక్‌లు లేవు, లాజిక్‌లు కావు. ప్రతి ప్రేక్షకుడు చిన్న పిల్లవాడిలా వినోదించే 'విచిత్రాలు' ఎందుకూ కొరగాకపోయినా, అన్ని మరచి ఆ కాసేపు తకతుల్ని చేసే చెనక్‌లు, "గమ్మత్తు స్టంట్లు" వూహా జనితమైన అపూర్వమనిపించే ఫీట్లు అందుకేయిది దేవాంతక-నరాంతక-కాలాంతకులు.

వీరికి కండఇలం, గుండెబలం, బుద్ధిబలం లేకపోలేదు మెషిన్‌గన్‌లతో కాల్చినా చక్కుచెదరదు. వారు ధరించే 'బుల్లెట్‌ప్రూఫ్' దుస్తుల 'మహిమ' అది. ఎంత ఎత్తైనా ఎగురుతారు. ఎక్కడినుంచైనా దుముకుతారు. వారి కారు మనుషులు లేకుండానే వస్తుంది. పోతుంది. ఏంచేసినా చెదరదు దానికిఅమర్చిన "వైర్‌లెస్" గమ్మత్తది. ఇంకా ఎన్నో తమాషా శక్తులున్న వాళ్ళకి కావలిందేముంది: పెద్దపెద్ద దోపిడీలు వాళ్ళకు గుత్తయ్యాయి. అలాంటి వాళ్ళ మీద అలాంటి శక్తులు లేకపోయినా వాళ్ళను హతమార్చాలని తాపత్రయపడే ముఠాలుండటం మాత్రం సహజమే - అదే జరిగింది. ఇక స్టంట్లు ఏ పక్కీలో ఎంత విచిత్రంగా సాగుతాయో చెప్పనవసరంలేదు.

అద్భుతాతక్కువదేమీకాదు. మనుష్యుల్ని చంపే యంత్రాలు, మనుషుల ప్రతిరూపాలు సృష్టించి, వారిష్టం వచ్చినట్లు చేయించే యంత్రాలు, చివరకు డబ్బును పుట్టించే యంత్రం యిన్ని వుంటే యిక యీ అంతక త్రయం ఎలా పూచుకుంటారు? వాటి కోసం పన్నాగాలు పన్నుతారు. అయుధాలను అంతంచేస్తారు: ఇన్నిచేసి చివరకు వాళ్ళు సాధించిందేమిటి? ఎందుకు? చిత్రంచూస్తే తెలుస్తుంది

మొత్తం మీద చిత్రంలో మనిషి చేయలేని, కనీసం వూహించలేని అద్భుతమైన ఆశ్చర్యకరమైన టిక్కులతోపాటు, ఇంగ్లీషు సినిమా గమక ఆ స్థాయిలో వుండే "అందమైన సీన్లు" కూడా మామూలుగా నే వున్నాయి

ఇంత ఆర్భాటంతో తీసిన ఈ చిత్రంలో సాంకేతిక విలువలగురించి వేరే చెప్పేదేముంది?

టోనికెండాల్, బ్రాడ్‌హారిస్, నిక్‌జోరాన్, నిక్‌బాంబ్ గ్లోరియాపాల్ తదితరులు నటించారు

మొత్తంమీదం యీచిత్రం థ్రిల్లింగ్‌గానే వుంది. "తెలుగులో ఒక్క మాటలో చెప్పాలంటే గమ్మత్తుగా వుంది"

ఈ చిత్రాన్ని ఆంధ్రలో అజంతా ఫిలిమ్స్‌వారు విడుదల చేశారు.

—వీరా

'మేనకోడలు' చిత్ర అర్ధ శతదినోత్సవ సభలో మాట్లాడుతున్న ఆ చిత్రం యువనిర్మాత శ్రీ సునీల్ చౌదరి

'శభాష్ పాపన్న' చిత్రంలో జగ్గయ్య, సావిత్రి

ఆధునిక రచయితల సమాఖ్య వారిచే 'కవితా సంకలనం'

మద్రాసు. సెప్టెంబరు 5

మద్రాసులోని ఆధునిక రచయితల సమాఖ్య ఆధ్వర్యాన 'కవితా సంకలనం' వెలువడనున్నది.

సామాజిక దృష్టి అభ్యుదయ దృక్పథం కలిగిన నవయువ కవులంతా తమ కవితలను సెప్టెంబరు 15 లోగా శ్రీ శ్రీకాంత్, ఆధునిక రచయితల సమాఖ్య 88 పాండీ బజార్ మద్రాసు-17 కు పంపవలసిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

లలిత, శాస్త్రీయ సంగీత, జాతీయ గీతాల పోటీలు

హనుమంతరాయ గ్రంథాలయంలో

విజయవాడ, సెప్టెంబరు 5

ప్రముఖ జాతీయవాది కీ॥ శే॥ డా॥ వెలిదండ్ల హనుమంతరావు 10 వ వర్ధంతి ఉత్సవం సందర్భంగా విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో అక్టోబరు 20, 21, 22 తేదీలలో లలిత సంగీతం, శాస్త్రీయ సంగీతం, జాతీయ గీతాల పోటీలు జరుగుతాయి

ఆంధ్రప్రదేశ్‌లో యువతీ యువకులు పాల్గొనవచ్చును

పోటీలకు తగినన్ని ప్రవేశపత్రాలు పంపే యువతీ యువకులకు విడి విడిగా పోటీలు నిర్వహింపబడతాయి.

పోటీలకు ప్రథమ, ద్వితీయ బహుమతు లుంటాయి.

ప్రతిపోటీకి ప్రవేశరుసుం ఒకరూపాయి. వివరాలకు శ్రీ పెనమకూరు కేశవరావు ప్రదానకార్యదర్శి, హనుమంతరాయ గ్రంథాలయం, గాంధీనగరం విజయవాడ - 3 కు వ్రాసి తెలుసుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ బాల కళా పరిషత్ పోటీలు

గుంటూరు, సెప్టెంబరు 5

గుంటూరులో బాలానంద కేంద్రంవారి యాజమాన్యమున నవంబరు 1, 12, 13, 14 తేదీలలో బాలల సంగీత నృత్య నాటిక పోటీలు జరుగుతాయి వివరములకు బి కె. విశ్వేశ్వరరావు కార్యదర్శి, బాలానంద కేంద్రం, పట్టాభిపురం, గుంటూరు - 4 కు వ్రాయవలెను

బాలల చిత్రలేఖనం పోటీలు

గుంటూరులో బాలానంద కేంద్రం అధ్వర్యమున బాలలదినోత్సవసందర్భమున నవంబరు నుండి 10 సంవత్సరములలోపు వయస్సుగల వారు పాల్గొన వచ్చునని, పట్టణంలో వివిధ కేంద్రములయందు పోటీలుజరుగునని కార్యదర్శి శ్రీ బి కె. విశ్వేశ్వరరావు తెలియచేస్తున్నారు.

నాటక రచనల్లో పోటీలు

రాజమండ్రి, సెప్టెంబరు 5

రాజమండ్రిలోని సాంస్కృతిక, సాహిత్య కళానికేతన్‌వారు నాటక రచనలలో పోటీలు నిర్వహిస్తున్నారు

దరఖాస్తులు పంపే గడువు సెప్టెంబరు 30 వ తేదీగా నిర్ణయించారు. ప్రథమ బహుమతి పొందిన నాటక రచనకు 118, ద్వితీయ బహుమతి పొందిన రచనకు 558 నగదు యివ్వబడుతుంది

వివరాలకు: కార్యదర్శి, సాంస్కృతిక సాహిత్య కళానికేతన్ - రాజమండ్రికి రాయవలెను.

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రు. పై.
	వెర్వేరు చక్రాలు	మతియేవ్	20	0-50
	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	105	2-00
	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగొను	టాల్‌స్టాయ్	24	0-60
	కొమ్ముల గొర్రెపిల్ల	షుకూర్‌బేక్ బెయ్‌షెనాలియేవ్	24	0-80
	అన్నిటికంటె బలమైన దెవరు?	వలేరియ్‌సూస్లోవ్	24	0-80
	మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0-50
	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్టో	16	0-50
	కథలు	గోర్కీ	182	2-40
	జమీల్యా	ఐత్ మాతోవ్	100	0-40
	తొలి ఉపాధ్యాయుడు	"	104	0-70
	హానీకేక్స్ పెడతానూ- తాయం పెడతానూ	కాత్యానా మాత్రినా	24	1-00
	నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం ||	యాకొవ్ పెరెల్మాన్	294	3-70
	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	365	1-40
	కార్మికవర్గం అంతర్జాతీయత	"	410	2-50
	నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2-50
	అతివాద బాల్యచాపల్యమూ - పెటీబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0-60
	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకో	228	3-00
	మనం చూడని ప్రపంచం	లెవెనొవ్‌స్కీ	208	4-40
	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4-00
	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమొవ్	603	9-00
	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిన్	100	1-70
	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. ఆఫనాసియేవ్	515	5-00
	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సెల్‌మాక్	230	3-00

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్
రోడ్డు - విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

వరీక్షలు మరియు పొలములోని శోధనలు దీనిని నిరూపించినవి: ప్రత్తి కాయల పెరుగుదలను అత్యధికంచేసి, అవసరమైన మొక్కలను అతి తక్కువగా వుంచుతుంది కాబట్టి, సైకోసెల్ వంట చిగురిని 45% వరకు అధికము చేసినది.
సైకోసెల్ వేసిన మొక్కలు ఇమిడికగా, దృఢంగా, ముదర అతు పచ్చ రంగుతో వుంటాయి. అందువలన, స్థలము, నీరు మరియు ఎరువును పొదుపు చేయును.
మొక్కలు ఒత్తిడి పరిస్థితులకు బాగా ఆగి, కొన్ని రోగములు మరియు చీడ క్రిముల నుండి నిరోధక శక్తిని పెంపొందించుకొనును.
అతి ముఖ్యమైనదేమిటంటే, సైకోసెల్ వేసిన ప్రత్తి మొక్కలకు ఉత్తమ రకమునకు చెందిన పెద్ద ప్రత్తి కాయలు వుండ అధిక పంటను ఇచ్చును.
అధిక లాభాలను కోరి ఎక్కువ ప్రత్తిని పండించు వారు అందరు మొక్క పెరుగుదలను క్రమపరచే సైకోసెల్‌ను వాడినందుకు ఇది తగిన బుజువు.



SISTA'S

CYANAMID ప్రపంచ మంతా వ్యవసాయ రంగానికి సేవ చేస్తుంది

ఎగ్రికల్చరల్ విభాగము
సయనమిడ్ ఇండియా లిమిటెడ్
పోస్టు బాక్స్ నెం. 9109, బొంబాయి-25

: ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :

ఇన్‌ఫర్ ఏజెన్సీస్, 3-5-822, హైదర్‌గూడ, హైదరాబాద్-1.

రామమోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్స్ నెం 384, ఎలూరురోడ విజయవాడ-2.

విశాలాంధ్ర

1972 సెప్టెంబరు 7 గురువారం

జాయింట్ సెక్రటరీ: కేంద్రప్రభుత్వ ధోరణి

ఏనాడు ప్రధానమంత్రి 'జాయింట్ సెక్రటరీ' నినాదాన్ని ఇచ్చి ప్రజలచేత మ్రింగించటానికి ప్రయత్నించారో ఆనాటి నుండి గుత్తాధిపతులు ఉత్సాహంతో ఆ నినాదాన్ని అందుకొని ప్రచారం సాగిస్తూ ఉన్నారు.

ఈనాడు కేంద్రపారిశ్రామికాభివృద్ధిమంత్రి సుబ్రహ్మణ్యం "శుద్ధ అమాయకుని"వలె తాతామోమోరాండంపై ఎందుకబ్బా ఇంత రగడ అని ఎదురు ప్రశ్నించటం ఆయనకే చెల్లు.

తాతా నివేదిక ఉపోద్ఘాతంలో కేంద్ర మంత్రివర్గానికి చెందినవారి సలహాలతోనే తాను ఆ నివేదికను రూపొందించినట్టు సెల్లడించాడు. కార్మికుల వేతనాలపై మారుటోరియం ప్రకటించమన్నాడు. కార్మికుల 'అశాంతి' ఎక్కువగా ఉందని గోడుపెట్టాడు. నెహ్రూప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక విధాన తీర్మానం సమూలంగా మార్చి కీలక పరిశ్రమలలో గుత్తాధిపతులకు చట్టబద్ధ ప్రవేశం కల్పించమన్నాడు. గుత్తాధిపతులకు కావలసిన పెట్టుబడులను కూడబెట్టిఇస్తే తాము సమర్థవంతమైనయాజమాన్యాన్ని కల్పించగలమన్నాడు. గుత్తాధిపతులకు 25 శాతం, ప్రభుత్వానికి 26 శాతం, ప్రభుత్వ ద్రవ్యసంస్థలకు 49 శాతం షేర్లతో 'జాయింట్ సెక్టారు' పరిశ్రమలను నెలకొల్పి దానిపై పెత్తనం తమకు అప్పగించమన్నాడు.

ఈ నివేదిక అంశాలపై కేంద్రప్రభుత్వం పైఖరిఏమిటి? అన్నదానికి చిదంబరసుబ్రహ్మణ్యం సమాధానమివ్వక చిదంబర రహస్యంగా ఉంచుతున్నాడు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధానాలు—పబ్లిక్ రంగవిస్తరణ, జాతీయ ఆర్థికవ్యవస్థలో దాని కీలకపాత్ర, గుత్తాధిపతులచేతుల్లో ఆర్థిక కేంద్రీకరణ నిరోధన వగైరాలపై తాతా నివేదిక ఎదురుదాడి చేస్తూంటే ప్రజలను ఉద్ధరిస్తానని చెప్పుకునే కేంద్ర మంత్రివర్గం ఎందుకు నోరు మెదపటంలేదు?

కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నామని, 'జాయింట్ సెక్టారు'లో ఏపరిశ్రమలనుచేర్చాలో ఈ మాసాంతానికి నిర్ణయిస్తామని, వీటితోపాటు గుత్తసంస్థల పాత్రికూడ నిర్ణయిస్తామని సుబ్రహ్మణ్యం సెలవిస్తున్నారు.

ఆమధ్య ప్రధానమంత్రితోసహా కేంద్రమంత్రులుచేసిన ప్రసంగాలు పరిశీలించినవారికి వీటి గూపం ఎల్లాఉంటుందో ఊహించటం అంత కష్టమేమీ కాదు. కీలక, భారిపరిశ్రమల నిర్మాణానికై గుత్తాధిపతులకు లైసెన్సులు ఇవ్వటం జరిగింది. 'జాయింట్ సెక్టారు' పరిశ్రమలలో యాజమాన్యం గుత్తసంస్థలకే వదలివేయాలనేది సుబ్రహ్మణ్యంలాంటి మంత్రులు ఆలోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి.

ప్రభుత్వ ప్రకటిత ధ్యేయం సోషలిస్టు సమాజ స్థాపన. ఆచరణలో నిర్మిస్తున్నది పెట్టుబడిదారి విధానం. గతంనుండి అనుసరిస్తూ వస్తున్న 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ' విధానం అంటే ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగాలతో కూడిన ఆర్థిక వ్యవస్థను విడనాడి అంతకంటే ప్రమాదకరమైన 'జాయింట్ సెక్టారు' విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించనున్నది. అంటే ప్రభుత్వమూ గుత్తసంస్థల 'ఏకీకరణ'కు ఈ విధానం దారితీసే ప్రమాదం ఉన్నది. పబ్లిక్ రంగం కుదించుకుపోతుంది.

ఇదే జరిగితే దేశంలో ఆర్థిక రంగంలోనేకాక, రాజకీయ వ్యవస్థపైన కూడ గుత్త పెట్టుబడిదారుల 'పట్టు' ఏర్పడి ఇవ్వడున్న ప్రజాతంత్ర వ్యవస్థ విధ్వంసమయ్యే ప్రమాదముంది.

గుత్త పెట్టుబడిదారులపట్ల కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న లొంగుబాటును యావత్ ప్రజాతంత్రవాదులంతా సమైక్యంగా ఎదుర్కోవాలి. గుత్తాధిపతుల ఎదురు దాడిని తిప్పికొట్టాలి.

ఏలూరులో గోల్డెన్ టుబాకో కంపెనీ కార్మికుల 'ధర్నా'

ఏలూరు, సెప్టెంబరు 5

ఏలూరులో గోల్డెన్ టుబాకో కంపెనీ కార్యాలయం ముందు సుమారు రు. 150 మంది స్త్రీ, పురుష కార్మికులు 'ధర్నా' జరిపారు.

కూలిరేట్లు పెంచాలని, సెలవులు మంజూరు చేయాలని. పని చూపలేనపుడు జీవనభృతి యివ్వాలని, వేజ్‌బోర్డు సిఫారసులను అమలు జరపాలని వారు డిమాండ్ చేశారు. (వి. వి.)

ఉచిత హోమియో వైద్య శిక్షణ

విజయవాడ, సెప్టెంబరు 5

విజయవాడ హోమియోపతిక్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యాన- లండన్ పేట లోని బాలభారతి విద్యాలయంలో ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు గత 3 సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన వైద్యులచే "ఆర్గనాన్ ఆఫ్ మెడిసన్" "మెటీరియా మెడికా"లను గూర్చి ఉపన్యాసాల రూపంలో ఉచితంగా హోమియో వైద్య శిక్షణ యివ్వబడుతుంది.

కనుక వైద్యులు, వైద్యవిద్యార్థులు యీ సదవకాశాన్ని వినియోగ పరచుకొన వలసిన హోమియోపతిక్ కల్చరల్ సొసైటీ కన్వీనర్ శ్రీ సూర్య ప్రకాశరావు కోరుతున్నారు.

పక్కుర్దిన్ పాలెంలో రజక వృత్తికి ఆటంకం

పిఠాపురం, సెప్టెంబరు 5

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా పక్కుర్దిన్‌పాలెంగ్రామంలో రజకులు బట్టలు ఉతుకుకొనే చెరువుగట్లపై గ్రామ పంచాయతీవారు ఆగస్టు 15 వ తేదీ కొద్దిరి మొక్కలు నాటారు. ఇందువలన రజక వృత్తికి ఆటంకం ఏర్పడింది.

కాన వెంటనే ఈ కొద్దిరిమొక్కలు తీసివేసి రజకులువృత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించవలసినదిగా ప్రదేశ్ రజక సంఘాధ్యక్షులు శ్రీ చలపాక తలుపులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

ఈ విషయంలో ఉపేక్ష చేసినమొదల రజకులు ఇబ్బందులు ఎదుర్కొనవాళ్ళి వుంటుంది రజకులేకాకుండా, గ్రామప్రజలు కూడా ఇబ్బందుల పాలౌతారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు, పంచాయతీ సమితి మొదలగు అధికార్లకు సహజన్లు సంపుకోవడమైనది.

మద్రాసులోని కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ దుస్థితి

మద్రాసులోని తెలుగుప్రముఖులు సహాయం చేయాలని విజ్ఞప్తి

కేసరి ఎడ్యుకేషన్‌సొసైటీ, మద్రాసులోనిమైలాపూర్‌లో 163 రాయపేట హైరోడ్‌లో వున్నది. దానికి అధ్యక్షులు కోశాధికారి డా॥ టి. ఎం. బాలకృష్ణ నెడుంగాడి, డాక్టర్ యస్. శేషగిరిరావు, శ్రీ వి. వి. శ్రీహరిరావు నాయుడు, శ్రీ జి. వి. సోమయాజులు, శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి, శ్రీ కె. వెంకటరాజు, శ్రీ కె. రాధాకృష్ణన్, శ్రీ కె. వి. చంద్రరావు దీనిలో పర్యవేక్షకులు. మైలాపూరు కేసరి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. వెంకటాచలశాస్త్రి టి. నగర్ కేసరి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ తిరుమలచారి, ఎక్స్ అఫీషియో సభ్యులు కార్యదర్శి శ్రీ కె. ఆర్. పురుషోత్తం; టి. నగర్ కేసరి హైస్కూలుకు, తెలుగు పైమరీ స్కూలుకు అడిటర్ వి. రాజన్న కరెస్పాండెంటు.

మైలాపూర్ కేసరి హైస్కూలుకు శ్రీ టి. శ్రీనివాసమూర్తి కరెస్పాండెంటు.

కేసరి ఎడ్యుకేషన్ సొసైటీ శ్రీ కె. ఎస్. కేసరి దాతృత్వంవల్ల ఏర్పడింది. తెలుగు విద్యార్థుల సౌకర్యార్థం వారు మద్రాసులో రెండు హైస్కూళ్ళు నిర్వహిస్తున్నారు. ప్రవాసాంధ్రులకు ఈ విద్యాలయాలు రెండు లేకపోతే పిల్లలకు చదివించుకోగల సౌకర్యమే వుండేది కాదంటే అతిశయోక్తికాదేమో!

టి. నగర్ విద్యాలయంలోను, మైలాపూర్ విద్యాలయంలోను సినిమా పరిశ్రమకు చెందిన అనేక కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యాధ్యయనం చేస్తున్నారు. అర్థికంగా ఎన్నో యిబ్బందులున్నా, తెలుగువారు అందరికీ వసతి కల్పించే గురుతర బాధ్యత తమపై గలదనే అభిప్రాయంతో యీ విద్యాలయాల నిర్వహణలు ఎంతో వితరణ కనబరుస్తున్నారు.

టినగర్‌లో కేసరి హైస్కూలు దుస్థితి వర్ణనాతీతం. ప్రహరీగోడ లేక తేనాంపేట చేరువగానున్న ఆ స్కూలు అవరణలోకి రౌడీలు ప్రవేశించి కల్లోలం రేపితే భీభత్సహత్యందిన విద్యార్థులు, విద్యార్థినులు దిక్కుతోచక పరుగులు పెట్టారు. దానికి ప్రహరీ గోడ కట్టించేందుకు ఇంతవరకు ఎవరూ ముందంజ వేయలేదు. మైలాపూరులో కేసరి హైస్కూలుకు సున్నం గొట్టించి చిన్న చిన్న పరస్మతులు జరిపేందుకు కూడా వసతి లేకుండా ఉన్నది

అందువల్ల మద్రాసులో జీవిస్తున్న ప్రవాసాంధ్రుల సౌకర్యార్థం నిర్వహించబడుచున్న కేసరి విద్యాలయాలకు ఆర్థికంగా తోడ్పడేందుకు మద్రాసులోని తెలుగు పౌరులంతా పూనుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా యీ విషయంలో ఒక నిర్ణయం తీసుకొని యీ తెలుగు విద్యాసంస్థల నిర్వహణకు ఇతోధికంగా తోడ్పడాలి. శ్రీ తిరుమల వెంకటేశ్వర దేవస్థానం వారు కూడ యీ విద్యా సంస్థలకు విరాళం ప్రకటించాలి.

ముఖ్యంగా సినిమావారు ఈ విషయంలో ముందంజవేసి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సివుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ఆంధ్రులకందరకు మద్రాసులో తెలుగువారికి విద్యా సౌకర్యాలలో గలలోపం గురించితెలుసు. అటువంటప్పుడు మనవారి మేలుకైమన సౌకర్యాలకొరకై నడుంకట్టి బాధ్యతకనబర్చి కేసరి విద్యాలయాల బాగుకు సినిమాహీరు పాటుబడితే ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం సినిమావారి బుద్ధికుశలతకు జోహారు చేస్తుంది.

అక్కినేని నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కృష్ణ, రామకృష్ణ, కాంతారావు, యస్. వి. రంగారావు, నాగభూషణం, గుమ్మడి, వాణిశ్రీ రాజబాబు, పద్మనాభం, అంజలీదేవి, భానుమతి, దేవిక, సావిత్రి, కాంచన, విజయనిర్మల, విజయలలిత, కృష్ణకుమారి, జానకి అదిగా గల వారంతా యీ విషయంలో తగు సమాలోచనలు జరిపి శాశ్వతంగా యీ యీతి బాధలు తొలగించేందుకు వలసిన విధి నేకరించాలని అర్థిస్తున్నాము.

ప్రభుత్వం పెట్టె అంక్షలవల్ల విద్యా విధానాలలో దుర్మార్గులవల్ల తెలుగు విద్యార్థుల కడగండ్లు నానాటికి ఎక్కువౌతున్నాయి. తెలుగువారు అదుకొని తగు తోడ్పాటు నందజేస్తే ఉత్తరోత్తరా ఇంగ్లీషు మీడియం ప్రైమరీ స్కూలు, కాలేజీకూడా ఏర్పడవచ్చు.

ప్రవాసంలో నున్న ఏ జాతి వారిలోనైనా ఐక్యత ఉంటుంది. కలకత్తాలోనూ, బొంబాయిలోనూ, ఢిల్లీలోనూ ఆంధ్ర సంస్థలు పురోగమిస్తున్నాయి మద్రాసు ఆంధ్రప్రదేశ్‌కు చేరువగా నున్నందువలనో, లేకమద్రాసులో ఆంధ్రప్రముఖులు విశేషంగా వున్నందువలనో ఢిల్లీలో అభించిన సహాయం మద్రాసులో అభించకుండా వున్నది

సినిమా ప్రముఖులు ముందంజవేస్తే ప్రజానీకం మేల్కొంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేకాదు, ఆంధ్రజాతి యంతా జాగరిత మవుతుంది.

శాంతిస్థాపనకై

యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం

గుంటూరుజిల్లా శాంతిసంఘమహాసభలో పలువురు వక్తల ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, సెప్టెంబరు 5

శాంతి స్థాపనకు యుద్ధాల నివారణకై ప్రతీప శక్తులకు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడవలసి వున్నదని ఈ నెల 3 వ తేదీన గుంటూర్లో జరిగిన జిల్లా శాంతి సంఘ మహాసభలో వక్తలు ఉద్ఘాటించారు.

గుంటూరుజిల్లా శాంతిసంఘ మహాసభ ఈ నెల 3 వ తేదీ సాయంత్రం ఇస్కస్ మేడపై జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సభకు ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘ అధ్యక్షులు శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు

ప్రారంభంలో ఇస్కస్ ఉపాధ్యక్షులు శ్రీ వడ్లమూడిగోపాలకృష్ణమూర్తి ప్రతినిధులకుస్వాగతం చెబుతూ సామాన్యప్రజలు శాంతిస్థాపనకు యత్నిస్తున్నప్పటికి కొన్ని వర్గాల ప్రజలకన్ను మూసి యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నాయని అన్నారు.

ఆంధ్రవాణి సంపాదకులు శ్రీ ముక్కామల నాగభూషణం సభను ప్రారంభిస్తూ ప్రపంచ శాంతిని అశించి ఈ మహాసభలు జరుగుతున్నవని అన్నారు.

మానవ సమాజంలో హెచ్చు తగ్గు లున్నంతవరకు శాంతి సౌఖ్యాలు లభించవని ఆయన అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ స్వార్థానికి ఏదోఒక పేరుతో ఉద్రేకాలను రెచ్చగొట్టి యుద్ధాలను ప్రేరేపిస్తున్నారని అన్నారు.

బ్రహ్మాండమైన శక్తిగల అమెరికా అతి చిన్నదేశమైన వియత్‌నామ్ ముందు చిత్తవటానికి కారణం ఆ ప్రజలు కందకాల్లోనే పుట్టి, కందకాల్లోనే పడుచుకొని, కందకాల్లోనే తుపాకిపట్టి పోరాడుతుండటమే నన్నారు

అధ్యక్షులు శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబులు వేయటంతో శాంతి పుట్టడం ఏర్పడిందన్నారు. అమెరికా ప్రభుత్వ పెట్టుబడులు, మనుగడ, మారణాయుధాల నిర్మాణానికి పరిమితమై ప్రపంచాన్ని మారణ హోమం చేయటకు వేదిక అయిందని తెలియచేశారు.

వియత్‌నామ్ ప్రపంచ శాంతికే అతి ప్రమాదకరమని అమెరికన్ సామ్రాజ్యవాదానికి కొమ్కరావి కొయ్యగా మారిందని తెలియజేశారు.

ప్రముఖ అభ్యుదయ రచయిత శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవితం పట్ల సరైన దృక్పథం ఏర్పడకపోతే శాంతిని ఏర్పరచటం అసాధ్యమన్నాడు.

చెడుదారి పట్టిన సంస్కృతిని నిర్మూలించాలని, అలోచనలో, వాతావరణంలో, మనస్తత్వంలో మార్పులు తేవాలని అన్నారు.

ప్రపంచం అభ్యుదయ సంస్కృతిలో ముందిగిలేలుతూ అభివృద్ధి నిరోధకులను ద్వేషించగలగాలని శ్రీ గంగినేని అన్నాడు. వియత్‌నామ్ ప్రజలకు పాలుపంచుతూ చూపినంత మాత్రానే చాలదని, ఆ వాతావరణాన్ని అందరూ ఏర్పరచుకోవాలని, ఒకేరాజులు కలవారు కలసి కృషిచేసి అభేద్యమైన శాంతి పుష్పమాల్ని నిర్మించాలని కోరాడు.

గుంటూరుజిల్లా సోషలిస్టు ఫోరం నాయకులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యు.యన్.ఓ లోని లోపాలను బహిర్గతంచేసి, శాంతిసుస్థిరం చేయుటకు తీసుకొని రావలసిన మార్పులను తెలియజేశారు.

తీర్మానాలు

శాంతి ఉద్యమ నాయకులు, ప్రముఖ న్యాయవాదులు శ్రీయుతులు ఎ. యన్. ఆర్. వారి, డి. యన్. ప్రసాద్, పనాబద్యశులు ఎన్ క్రుమా, ఆఫ్రికా స్వాతంత్ర్య వీరులు జె.వి. మార్క్సాగర్ల అకాలమరణాలకు పాపభూతి ప్రకటిస్తూ వారివల్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనంగా లేచి నిలబడ్డారు,

అమెరికన్ పైశాచిక దాడులకు వ్యతిరేకంగా పోరాడుతూ అజేయంగా పురోగమిస్తున్న ఉత్తర వియత్నామ్ వీర ప్రజానీకానికి జేజే లర్పిస్తూ, అమెరికా పైశాచిక దాడులను ఖండిస్తూ తీర్మానించాడు.

అంగోలా, మొజాంబిక్, గినీ, విస్సాలో జరుగుతున్న విముక్తి పోరాటాలను బలపడుతూ, దక్షిణ ఆఫ్రికాలో శ్వేత ప్రభుత్వం అనుసరిస్తున్న వర్ణ వివక్షతను ఖండిస్తూ, భారత ప్రభుత్వం దక్షిణవియత్నామ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించాలని జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని వెంటనే పూర్తి దౌత్య స్థాయిలో గుర్తించా

(మిగతా 6 వ పేజీలో)

విజయవాడ పట్టణ యువజన సంఘ కన్వీనింగ్ కమిటీ

విజయవాడ, సెప్టెంబరు 5

విజయవాడలోని యువజన సంఘ ముఖ్య కార్యకర్తలు ఈ రోజున లెనిన్ భవన్‌లో సమావేశమై ఒక కన్వీనింగ్‌కమిటీని ఎన్నుకున్నారు.

సమావేశానికి శ్రీ షేక్ నాసర్‌వలీ అధ్యక్షత వహించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ బూరాడ శ్రీరామయ్య హాజరై కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు అవశ్యకతను వివరించారు. ప్రదేశ్ యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీమతి జ్యోత్స్నాదేవి హాజరయ్యారు.

18 సంవత్సరాల ఓటింగ్ హక్కును డిమాండ్ చేస్తూ ఈ నెల 7 న ఉరేగింపు, సభ నిర్వహించాలని తీర్మానించారు, కాజా మహాసభలు, పార్టీ సాహిత్యం, పత్రికల గురించి జిల్లా కార్యవర్గ నిర్ణయాలన్ను జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ వివరించారు. జిల్లా విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు కాట్రగడ్డ వెంకట నారాయణ కూడా మాట్లాడారు.

వివిధ అంశాలపై చర్చించిన అనంతరం శ్రీ గంధం పాండురంగారావు కన్వీనరుగా శ్రీయుతులు షేకునాసర్‌వలీ, జి.వి. అంజనేయులు, రాజేశ్వరరావు, మీసాలవెంకట్రావు, జి. రాధాకృష్ణమూర్తి, కొరగుడి శేఖర్, రాఘవరాజు, కుమారి సమత సభ్యులుగా కన్వీనింగ్ కమిటీ ఎన్నికైంది.

తదనంతరం సభ్యత్వం చేర్పించేందుకు వివిధ వార్డులనుండి కోటాలు తీసుకున్నారు. సభ్యత్వం ఈ నెల 15 లోగా చేర్పించి ఎంపాలనీ, ఈ నెలాఖరు లోగా శాఖా మహాసభలు జరిపి, నవంబరు నెలాఖరుకు పట్టణ మహాసభ జరపాలని నిర్ణయించారు.

ఈ నెల 7 వ తేదీన పూరేగింపు, బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

తదనంతరం కన్వీనింగ్ కమిటీ సమావేశమై వార్డుల వారీగా పని విభజన చేసుకొని కార్యక్రమం తీసుకున్నది.

విజయవాడలో రష్యన్ భాషా తరగతులు

విజయవాడ, సెప్టెంబరు 5

విజయవాడలో రష్యన్ భాష బోధన తరగతులు ఈ సంవత్సరం కూడా భారత్-సోవియట్ సాంస్కృతి సంఘం విజయవాడ శాఖ ఆధ్వర్యాన నిర్వహించబడుతున్నాయి.

విద్యార్థులు ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు.

విజయవాడశాఖ నిర్వహించిన తరగతులలో నేర్చుకున్న విద్యార్థులు గత సంవత్సరం డిప్లొమాలు కుమారి పి. హెచ్. ఎస్. వి. సుబ్బలక్ష్మి డిస్టింక్షన్ పొంది భారతదేశం మొత్తంపైన ప్రథమ స్థానం పొందారు. శ్రీ చలపతి రంగయ్య కూడా డిస్టింక్షన్ పొందారు.

గత సంవత్సరం సర్టిఫికెట్ కోర్సులో విజయవాడకు చెందిన శ్రీ అర్. కామేశ్వరరావు ప్రథమ శ్రేణిలోను, శ్రీ సి. చంద్రశేఖరరావు ద్వితీయ శ్రేణిలోను, కుమారి అబ్బూరి నిర్మల ద్వితీయ శ్రేణిలోను ఉత్తీర్ణులయారు.

అక్టోబర్ 2 న జాంబియాకు వి. వి. గిరి పయనం

లుసాకా, సెప్టెంబరు 5

నాలుగు రోజులు జాంబియాలో అధికార పర్యటనకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అక్టోబర్‌లో వస్తారని టాస్ ప్రకటించింది.

తర్వాత శ్రీ గిరి ఇథియోపియా, టాంజానియాలను కూడా సందర్శిస్తారు.

అక్టోబరు మొదటి వారంలో

హైదరాబాదు అభ్యుదయ రచయితల మహాసభ

సన్నాహక కమిటీ ఏర్పాటు

హైదరాబాదు, సెప్టెంబరు 5

హైదరాబాదు నగర అభ్యుదయ రచయితల మహాసభ అక్టోబరు మొదటివారంలో జరపాలని గతఆదివారం జరిగిన రచయితలు, కార్యకర్తల సమావేశంలో నిర్ణయించారు.

మహాసభ నిర్వహణకుగాను శ్రీ ఏటుకూరి ప్రసాద్ కన్వీనర్‌గా, శ్రీయుతులు కాచినేని రామారావు, దామోదరరావు, కన్నోజి లక్ష్మీకాంతం, అమముల శ్రీహరి, సుదర్శనాచార్య, మదుగంటి పాండురంగాచార్య, పోలా సురేంద్రరెడ్డి, బాలకృష్ణకులకర్ణి, సత్యం, దేవులపల్లి రామారావు, రుషుశ్రీ, రమణానందరెడ్డి, వెంకయ్య నాయుడులతో ఒక సన్నాహక కమిటీ ఏర్పాటు చేయబడింది.

అభ్యుదయ రచయితల సమావేశం

నగర అభ్యుదయ రచయితల సమావేశం శ్రీ కన్నోజి లక్ష్మీకాంతం అధ్యక్షతన గత ఆదివారం జరిగింది

ప్రఖ్యాత అభ్యుదయ కవి శ్రీ గజ్జెల మల్లారెడ్డి, అభ్యుదయ రచయితల సంఘపునర్నిర్మాణాన్ని గురించి తలెత్తిన వాదోపవాదాలను గురించి విపులంగా వివరించారు.

అనేక మంది యువ రచయితలు తమ స్వీయరచనలను చదివి వినిపించారు. శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి సమీక్షిస్తూ ప్రసంగించారు.

శ్రీఏటుకూరి ప్రసాద్ వందనసమర్పణ చేశారు.

నాటక విభాగం

అభ్యుదయ రచయితల సంఘం అనుబంధంగా విజయవాడలో సమన్వయ కమిటీ

విజయవాడ, సెప్టెంబరు 4

కృష్ణాజిల్లా అభ్యుదయ రచయితల సంఘానికి అనుబంధంగా ఏర్పాటు కానున్న నాటక విభాగానికి విజయవాడ పట్టణానికి సంబంధించి ఒక కళాకారుల సమన్వయ కమిటీ ఏర్పడింది.

అభ్యుదయ భావాలు గల వివిధ నాటక సమాజాల ముఖ్యులతో జిల్లా అభ్యుదయ రచయితల సంఘ నాటక విభాగం కన్వీనర్ శ్రీ జి. వి. అంజనేయులు ఈనెల 3 న లెనిన్ భవనంలో ఒక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈసమావేశానికి 'ఎర్రమట్టి' నాటక రచయిత శ్రీ ఎం. జి. రామారావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

అభ్యుదయ రచయితల సంఘ నాటక విభాగం, విజయవాడలో సమన్వయ కమిటీ ఏర్పాటు అవశ్యకతను గురించి శ్రీయుతులు మైత్రేయ, జి. వి. అంజనేయులు, ఎం. జి. రామారావు, పురుషోత్తం పాత్రుడు శ్రీహరి మాట్లాడారు. దానిపైచర్చించిన అనంతరం 5గురితో కమిటీ ఏర్పడింది. అందులో శ్రీయుతులు మైత్రేయ, ఎం. పురుషోత్తం పాత్రుడు, శ్రీహరి, రాము. జి. వి. అంజనేయులు వున్నారు.

అభ్యుదయ భావాలుగల సమాజాలను ఒక వేదికమీదకు చేర్చేందుకై వారానికి ఒక నాటక చొప్పున ప్రదర్శన యించేందుకు కమిటీ కార్యక్రమం తీసుకున్నది అలాగే కమిటీ అధ్వర్యంలో ఒక దక్కని ఉదాత్తమైన నాటకాన్ని చేపట్టాలని నిర్ణయించి అందుకు ప్రథమంగా 'ఎర్రమట్టి' నాటకాన్ని ఎన్నిక చేసింది.

మున్సిపల్ టీచర్ల బైఠాయింపు సమ్మె

నర్సాపురంలో

నర్సాపురం, సెప్టెంబరు 5

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపల్ టీచర్ల బైఠాయింపు సమ్మె నేటికో 21 వ రోజుకు చేరుకొంది.

పట్టణ ప్రముఖుల దళాల వారీగా రిలే నిరాహారదీక్ష ప్రతిరోజు చేస్తున్నారు.

శ్రీ గాదారయుల సత్యనారాయణమూర్తి ఆగస్టు 27 వ తేదీనుండి "అమరణ నిరాహారదీక్ష" ప్రారంభించారు 73 సంవత్సరాల వయస్సుగల ఈయన స్థితి రోజురోజుకి విషమిస్తున్నది. వేలాది పట్టణ ప్రజలు మున్సిపల్ ఆఫీసువద్దచేరి తమ తీవ్రాందోళన వ్యక్తం చేస్తున్నారు

ఆగస్టు 29 వ తేదీన సైలర్ హైస్కూలు, లెనిన్ హైస్కూలు, మిషన్ హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులపట్ల సంఘీభావం తెలుపుతూ సమ్మె చేశారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ ల నాయకులు శ్రీ వి. రామకృష్ణారావు ఆగస్టు 29 వ తేదీన ఉపాధ్యాయుల సభలో మాట్లాడుతూ తన సిబ్బందికి జీతాలు ఇవ్వలేని మేనేజమెంటు రాజీనామా ఇవ్వాలని, ప్రతి నెలా జీతాలు అందుతూవుంటేనే ప్రతకలేని యీ రోజుల్లో 9 నెలలు జీతాలు బకాయిపడటం దారుణం అని, నర్సాపురం మున్సిపల్ ఉపాధ్యాయులు దాచుకొన్న ప్రావిడెంటు ఫండ్ బాకీలు సొమ్ముకు 3 లక్షలు ఖర్చు చేసిన మేనేజిమెంటుపై మిస్ అప్రోప్రియేషన్ క్రింద కేసు పెట్టాలని అన్నారు. రామకృష్ణారావు రు. 100 లు విరాళం ఇచ్చారు.

ఆగస్టు 30 వ తేదీన నర్సాపురం మార్కెట్టు బంద్ చేశారు. ఆరోజు మధ్యాహ్నం పెద్ద ఊరేగింపు జరిగింది. సాయంత్రం గాంధీబజారులో పెద్ద బహిరంగసభ జరిగింది

ఉపాధ్యాయుల జీతాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవలసిందిగా ప్రజలు కోరుతున్నారు

పిన్నమనేని పట్టాభి రామయ్య మృతి

విజయవాడ, సెప్టెంబరు 5

శ్రీ పిన్నమనేని పట్టాభి రామయ్య (పట్టాభి) గతనెల 22 వ తేదీ సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో మృతి చెందారు.

కడుపునొప్పివలన ఆపరేషన్ చేయించుకున్నారు-కాని ఆస్పత్రిలోనే మృతిచెందారు.

శ్రీ పట్టాభిగారి స్వగ్రామం గుడివాడ తాలూకా కురుమద్దాలి వీరు జాతీయోద్యమంలో పాల్గొని 1932-33 సంవత్సరాలలో జైలుకెళ్ళారు.

ఆ తర్వాత కమ్యూనిస్టుపార్టీలో చేరారు. పార్టీలో తాము తీసుకొన్న కార్యక్రమాన్ని ఆత్మవిశ్వాసంతో నిరంతరం నిర్వహించారు.

ఇటీవల కొద్ది సంవత్సరాలుగా అస్వస్థత కారణంగా విజయవాడలో వుంటున్నారు.

సభలు-సమావేశాలు

నల్గొండజిల్లా కమ్యూనిస్టుపమితికార్యవర్గ సమావేశం ఈ నెల 11 వ తేదీ వరలు 12 గంటలకు హైదరాబాద్‌లోని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో జరుగుతుంది.

భద్రాచలంలో 500 మందితో ధర్నా

హైదరాబాద్, సెప్టెంబర్ 3

భద్రాచలం డివిజన్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని. కరువుపనులు ప్రారంభించాలని, కిలో బియ్యం 75 పైసలకు, కిలోజొన్నలు 50 పైసలకు అమ్మించాలని, భద్రాచలం ఆర్. డి. వో కార్యాలయం ముందు ఈనెల 1వ తేదీన 500 మంది ప్రజలు ధర్నా జరిపారు

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మందరపు మృత్యుంజయారావు, పట్టణ శ్రీ దాసరి వెంకయ్య, తంబల్ల వీరాస్వామిలు నేడు మూడోదినంగా విరాహారవ్రతం ప్రారంభించారు

ఇంతవరకు భద్రాచలం డివిజన్‌లో కరువు పనులు గాని, చౌకదుకాణాలు గాని ఎక్కడా ప్రారంభించలేదు.

ఆకలిబాధలకు తట్టుకోలేక భద్రాచలం తాలూకా రాయిసేవ గ్రామంలో దేగల వీరయ్య, దేగలరాములు (4 సంవత్సరాలు) కొండిపల్లి గ్రామస్తుడు, గిరిజనుడు కంగల పొట్టియ్య అనే ముగ్గురుమరణించారు.

భద్రాచలంకమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘంఒకగంజికేంద్రాన్నినడుపుతున్నాయి.

రోజూకు ఈకేంద్రంలో 500మంది ప్రజలకు గంజికాచి పోస్తున్నారు.

ముఖాముఖి...

ఎందుకీ శుష్కప్రియాలు? ఎన్నాళ్లీ శూన్యహస్తాలు?

సెప్టెంబరు 5వ తేదీ ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి ప్రదానమంత్రి తదితరులు తాము సహజ ధోరణులలో "చక్కని" సందేశాలిచ్చారు.

ఉపాధ్యాయులకు సమాజంలో నేడు సముచితమైన ప్రతిపత్తి లభించ

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

తెల్లమచ్చలు

ఏరకంతెల్ల మచ్చలై నాబరేవానిరంగు మరియు ఎఱ్ఱమచ్చల రంగు, మా ప్రఖ్యాత బొషరం "డాగ్‌విసాశక్" వాడినయెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు దర్మంపలె నుండిపోవును. ప్రచారం కొఱకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము వెంటనే వ్రాయండి

ROUND BHAWAN (Ds)
P. o. KATRISARAI (GAYA)

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

మా ఆఫీసుచే కోడెపాటి వెంకయ్య (యిలప్రోలు పోస్టు) గారి జీవితంపై జారీ చేయబడిన పాలసీ నెం. 3811237 పోయిన దని తెలిసినందున ఈ తేదీనుండి ఒకనెల దినములలో ఏ విధమైన ఆక్షేపణలు రానిచో దూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం.) యన్. టి. రాజు,
సీనియర్ డివిజనల్ మేనేజరు,
మచిలీపట్నం, 6-9-72.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మచిలీపట్నం, డివిజనల్ ఆఫీసు.

ఈ ఆఫీసువారిచే శ్రీ జాలపల్లి గంగారావు (పైడూరుపాడు పోస్టు) గారి జీవితంపై జారీ చేయబడిన పాలసీ నెంబరు 36490421 పోయినదని తెలియవచ్చినందున ఈ రోజు నుండి ఒక నెల దినములలో ఏ విధమైన ఆక్షేపణలు రానిచో దూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం) ఎన్. టి. రాజు,
సీనియర్ డివిజనల్ మేనేజరు,
మచిలీపట్నం,
6-9-72.

కనిపించడములేదు

వంజవాక జయచంద్రయ్య. వయసు 20 సం॥లు, ఎత్తు 5 అ. 2 అం. చామన ఛాయ. పొడవు గాయపు మచ్చ. గుర్తులు బాలుని ఆచూకి తెలిసినవారికి రు. 216/- లు బహుమతి ఇవ్వబడును. క్రింది అడ్రసుకు తంతిమూలముగా తెలిపేది.

జయచంద్రయ్యకు—

నాయనా! నిన్ను కుమారుడవనుబాధ్యతతో ఆదేశములొసంబలించినందుకు నీమనస్సుకు చాలా బాధకలిగిందని నాకు తెలుసు. ఇప్పుడు నీకంటె ఎక్కువగా బాధపడుచున్నాము. మీ తల్లి ఆనాడు మొదలు మందం పట్టినది. కుటుంబ సభ్యులు విచారముతో నున్నారు. ఇదంతా నీమీద భ్రాంతిచేతనె. కాన గతాన్ని మరచి వెంటనే ఇయలుదేరి రావలెను

వి. స్వామిశెట్టి
ది ప్రకాష్ అయిల్స్ కంపెనీ &
ది ప్రకాష్ జనరల్ స్టోర్స్,
శ్రీకాళహస్తి, చిత్తూరుజిల్లా.

మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 6

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 5-9-72 నాటి టోకు ధరలు(క్వింటాల్‌నకు పంచి ఇచ్చులు, నమ్మలు మినహా).

ధాన్యం

	వెంబడ్డు	అమ్మకపు
విజయవాడ	93-33	78-66

బియ్యం

విజయవాడ	148-00	122-00

అపరాలు

	కందులు	పెసలు
విజయవాడ	140-00	212-00
రాజమండ్రి	140-00	235-00
గుంటూరు	140-00	230-00
	పెసలు	శనగలు
విజయవాడ	165-00	130-00
రాజమండ్రి	175-00	—
గుంటూరు	165-00	130-00

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	470-00
నందిగామ	208-00	425-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	175-00	169-50
కాదేవల్లిగూడెం	—	—

ధనియాలు

విజయవాడ	162-50

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	241-50	175-00
కడప	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	280-00	160-00

ప్రత్తి

	పాలం	శుష్కి
ఆదోని (ప్రత్తి)	—	—
నామధ్రు	—	—

దంతపండు

	1వ రకం,	2వ రకం
విజయవాడ	185-00	160-00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి.	పాతవి
విజయవాడ	400-00	450-00
పాలకొల్లు	380-00	400-00

బంగారం- వెండి

విజయవాడ

అళ్ళగడ్డలో 1500 మంది అన్నార్తుల ప్రదర్శన

అళ్ళగడ్డ, సెప్టెంబరు 6

తక్షణమే అరికి ధరలు అరికట్టాలని, కరువు పనులు చేపట్టాలని, డిమాండ్ చేస్తూ యీ నెల 2 వ తేదీన అళ్ళగడ్డ తాలూకా ఆఫీసు ముందు 1500 మంది అన్నార్తులు ప్రదర్శన చేశారు.

ఆగస్టు 11 వ తేదీన స్థానిక శాసన సభ్యులు శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. దాసుప్పయ్య, తదితర ప్రజాసంఘాల నాయకులు తహసీల్దారును, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరును కలుసుకొని కరువుపరిస్థితిని వివరించి తక్షణం సహాయ చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేశారు. సహాయ చర్యలు చేపడతామని అధికారులు హామీయిచ్చారు. కాని ఇప్పటికీ తాలూకాలంతటా దుర్భరమైన కరువుపరిస్థితులున్నాయి. అనేక గ్రామాల్లో త్రాగడానికినీరుకూడాదొరకడంలేదు

దొగలమర్రి, మద్దూరు, గొడిగనూరు, కొత్తపల్లె, గోనంపల్లె గ్రామాల ప్రజలు కొన్నిమైళ్ళదూరం వెళ్ళి మంచినీరు తెచ్చుకుంటున్నారు. చిన్న, విమ్మలోటలు ఎండిపోతున్నాయి. చెరువులన్నీ ఎండిపోయాయి. చెరువు కింది పంటలు మాడిపోతున్నాయి.

కంకిపాడులో

కంకిపాడు, సెప్టెంబరు 6

ఈనెల 1, 2, 3, 4 తేదీలలో కంకిపాడు పంచాయితీ సమితి ఆఫీసుముందు 48 గంటల రిలే నిరాహార దీక్షలు జరిగాయి.

3, 4 తేదీలలో నిరాహారదీక్షలో పాల్గొన్న దళానికి శ్రీ పెల్లంకి వెంకటరత్నం పళ్ళరసం ఇచ్చి నిరశనం విరమింప జేశారు.

అనేక మంది వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, నిరశన వ్రతులను పరామర్శించి తమ సంపీడభావం వ్యక్తంచేశారు.

చల్లపల్లిలో

దివి తాలూకా చల్లపల్లిలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘ నాయకుడు శ్రీ కాటూరు దేవసుందరరావు నాయకత్వాన రెండవదళం యీ నెల 3వ తేదీన నిరాహార దీక్ష ప్రారంభించింది.

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కుంటపాల ప్రకాష్, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నాదెళ్ళ నాగయ్య, శ్రీయుతులు మరీదు సామేలు, లింగంనేని వెంకయ్య, కె. చెంచయ్య, డి. సత్యనారాయణ, డి మధుసూదనరావు ప్రభృతులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

పాట్నాలో విద్యార్థులపై పోలీసుల దమనకాండ

కమ్యూనిస్టు, కాంగ్రెస్ లెజిస్లేటర్లపై దాడి

పాట్నా, సెప్టెంబరు 6

బీహార్ శాసనసభ భవనంముందు నిన్న ప్రదర్శన జరిపిన వేలాదిమంది విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి జరిపి బాష్పవాయువు ప్రయోగించడంతో అనేకమంది గాయపడ్డారు.

పాట్నా యూనివర్శిటీ ఆవరణ నుండి పోలీసుదళాలను ఉపసంహరించాలని తదితర డిమాండ్లు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన జరిపారు. పోలీసులు దాదాపు 100 బాష్పవాయువు షెల్స్‌ను ప్రయోగించారు.

లాఠీచార్జీలో కాంగ్రెస్ శాసనసభ్యురాలు శ్రీ రఘువన్స్ దరూకా గాయపడ్డారని పి. టి. ఐ తెలిపింది.

తన సహచరుడైన శ్రీ బాలికరామ్‌పై పోలీసులు దాడి జరిపారని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ అంబికా ప్రసాద్ చెప్పారు. శాంతియుతంగా ప్రదర్శనచేస్తున్న విద్యార్థులపై పోలీసులు కవ్వింపుగా లాఠీచార్జీకి తలపడ్డారని మరొక కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ అజిత్ బెనర్జీ అన్నారు

పోలీసుల దాడితో విద్యార్థుల ఆగ్రహావేశములవడంతో పరిస్థితితీవ్రరూపందాల్చింది. ప్రదర్శకులు పోలీసులమధ్యరాళ్ళు, లాఠీలతో భీకర పోరాటం జరిగింది, విద్యార్థులను తరిమి కొట్టామని పోలీసులు చెప్పారు. ఈ దాడిలో తమ సహచరులనేకమంది గాయపడ్డారని విద్యార్థులు చెప్పారు.

బీహార్ రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండివచ్చినవిద్యార్థులు నిన్నయిర్కుదసమావేశమయ్యారు. "పోలీస్ జులుం బంద్‌కరో" "ముఖ్యమంత్రి కేదార్ పాండే మూర్‌దాబాద్" అని నినాదాలిస్తూ వారు ప్రదర్శన జరిపారు. శాసనసభ గేట్‌వద్ద పోలీసులు వారిని అడకాయించారు.

ఆర్. యం. యస్. కార్యాలయంపై పోలీసుదాడి: ఉద్యోగులసమ్మె

అనంతరం పోలీసులు ఆర్. యం. యస్ ఆఫీసుపై కూడా దాడిచేశారు. అక్కడి సిబ్బందిని దారుణంగా కొట్టారు. సాయుధులైన పోలీసులు తమపై దాడిచేసికొట్టారని దీనిపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేస్తూఉద్యోగులు ప్రధాని శ్రీమతి గాంధీ, ఇతర మంత్రులకు టెలిగ్రాంలు ఇచ్చారు.

తమపై దాడి గురించి విచారణ జరిపించడానికై గత రాత్రి బైఠాయింపు సమ్మె జరిపారు.

ఆర్. యం. యస్. ఆఫీసుపై దాడి జరపాలని పోలీసులకు అసాంఘిక తత్త్వ ఇవ్వలేదని ముఖ్యమంత్రి ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

శాసనసభ్యుల ఖండన

శాసనసభ సమావేశం తిరిగి ప్రారంభమైన అనంతరం పోలీసు దారుణాలపట్ల అనేకమంది సభ్యులు తీవ్ర ఆందోళన ప్రకటించారు.

విద్యార్థులు కేవలం జెండాలే ఎట్టుకొస్తున్నారు. ఆయుధాలు తీసుకురావడంలేదు. వారిపై దాడిచేయడం అసాధారణమైనదని, ప్రతిపక్ష నాయకులు శ్రీ కర్పూరీ ఠాకూరు అన్నారు

పరిస్థితిని అదుపులోకి తెవడానికి వెళ్ళిన శాసనసభ్యులు సిల్లు కూడా నీరంగా ప్రవర్తించారనీ, కమ్యూనిస్టు శాసన సభ్యునిపై పోలీసులు దాడి చేశారనీ కర్పూరీ ఠాకూర్ అన్నారు. ప్రజల వాణిని వినిపించడానికి ప్రయత్నించిన వారిని అంతం చేయడానికి పోలీసులకు అంతులేని అధికారా లివ్వాలని ప్రభుత్వం అనుకుంటున్న దన్నారు

కాంగ్రెసు శాసన మండలి సభ్యుడు, పత్రికా ఫొటోగ్రాఫర్ గాయపడ్డారని. జనసంఘ్, సోషలిసు శాసన మండలి సభ్యులన్నారు. కేదార్ పాండే మంత్రివర్గం రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

అసెంబ్లీ భవనం వెలుపల పోలీసుదాడి అనంతరం ఒక విద్యార్థి ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకుంది. గంటసేపు సమావేశం జరిగిన అనంతరం మరొకసారి తనను కలుసుకోవలసిందిగా ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి వింత ఆరోపణలు

కమ్యూనిస్టు, సోషలిసులు ఇతర పార్టీల వారు కలిసి ఈ "అల్లర్లను రెచ్చగొట్టారని" ముఖ్యమంత్రి కేదార్‌పాండే నిన్న పత్రికల వారితో అన్నారు.

ప్రదర్శకులలో విద్యార్థుల కంటే బయటి వారే ఎక్కువ మంది ఉన్నారని ఆయన వాదించారు.

పోలీస్ స్టేషన్‌పై దాడి

దాదులు అనంతరం పరిస్థితి తీవ్రస్థాయికి చేరడంతో కొంత మంది విద్యార్థులు అసెంబ్లీ వద్ద గార్డాలిగాగ్ పోలీసు స్టేషన్‌పై దాడి జరిపారు. ఒకబస్సు. షాపును దగ్ధంచేశారు

సాయంత్రం నాలుగు గంటలకు భోరున వర్షం కురవడంతో పోలీసులు ప్రదర్శకులు "యుద్ధం" ఆపి తలదాచుకునేందుకు పరిగెత్తారు. పరిస్థితి మాత్రం ఉద్రిక్తంగానుంది

సింప్సన్ కార్మికుల పికెటింగ్

మద్రాసు, సెప్టెంబరు 6

యాజమాన్యం అవలంబిస్తున్న వివక్షాధోరణికి నిరసనగా, ఈ నెల 7 వ తేదీన సింప్సన్ గ్రూపు కంపెనీల హెడ్ ఆఫీసుముందు పికెటింగ్ జరిపేందుకు సింప్సన్ కార్మిక యూనియన్ నిర్ణయించింది.

మ్యూనిచ్

(1 వ పేజీ తరువాయి)

జరుగుతుందని నిన్న గెరిల్లాలు ప్రకటించారు.

కాల్పులలో ఒక ఫైలెట్ తీవ్రంగా గాయపడ్డారు.

వాల్‌థీమ్ సంతాపం

ఇజ్రాయిల్ క్రీడాకారులు చనిపోయిన అనంతరం బక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి వాల్‌థీమ్ సంతాపాన్ని తెలియచేస్తూ ఇజ్రాయిల్ ప్రధానికి సందేశాన్ని పంపించారు.

ఇజ్రాయిల్ బందీల విడుదలకు చేసిన ప్రయత్నాలు విఫలమయిన అనంతరం జరిగిన యీ అర్థరహిత వినాశనంపట్ల వాల్‌థీమ్ విచారాన్ని ప్రకటించారు.

నిక్సన్ విచారం

చనిపోయిన ఇజ్రాయిల్ క్రీడాకారుల కుటుంబాలకు అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ సంతాపాన్ని తెలియచేశారు.

పశ్చిమ జర్మనీ కారణం

మ్యూనిచ్ విషాద సంఘటనలకు పశ్చిమ జర్మనీ అధికారులే కారణమని నిరసిస్తూ విమర్శించింది

ఈ ఘటన సందర్భంగా చనిపోయిన అరబ్ గెరిల్లాలు మృత వీరులని అధికార డెమాక్రాటిక్ రేడియో పేర్కొన్నది.

హెకెల్ ఖండన

ఈజిప్టు అధికార దిన పత్రిక అల్ అహ్రాం సంపాదకులు హెకెల్ మ్యూనిచ్ ఘటనపై వ్యాఖ్యానిస్తూ నిస్పృహ పరిస్థితిలో నిస్పృహచెందిన వ్యక్తులు చేసిన పని అన్నారు.

ఇజ్రాయిల్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

ఇజ్రాయిల్ క్రీడాకారుల మృతిపై చర్చించేందుకు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి గోల్డా మీర్ మంత్రివర్గ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

తొలి వార్తలు

మ్యూనిచ్, సెప్టెంబరు 5

ఇజ్రాయిల్ జట్టులోని ఆటగాళ్ళను పాలస్తీనా గెరిల్లాలు నేడు బందించిన అనంతరం ఇక్కడ జరుగుతున్న 20 వ ఒలింపిక్ పోటీలను బాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు.

అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు నేడిక్కడ పై విషయాన్ని ప్రకటించారు.

పాలస్తీనా గెరిల్లాలు నేటి తెల్లవారుజామున ఒలింపిక్ గ్రామంలో ప్రవేశించి ఇజ్రాయిల్ క్రీడాకారులను ఐదువురిని కాల్చివేశారు. మరో 13 మందిని నిర్బంధించారు. ఇజ్రాయిల్ నిర్బంధించిన పాలస్తీనా ఖైదీలను విడుదల చేయనిచో, తమకు ఎట్టు పడిన వారిని కాల్చి వేస్తామని గెరిల్లాలు ప్రకటించారు.

గెరిల్లాలు కాల్చివంపిన ఇజ్రాయిల్ క్రీడాకారుల స్మృత్యర్థం రేపు సామూహిక ప్రార్థనలు జరిపాలని ఒలింపిక్ పోటీల నిర్వహణ అధికారులు ప్రకటించారు

సామూహిక ప్రార్థనలు జరిగే దాకా పోటీలు జరగవని ప్రకటించారు. ఈ సంఘటన ఫలితాలనిబట్టి పోటీలు పునరుద్ధరణ ఆధారపడి వుంటుందని ప్రకటించారు

ఈజిప్టు జట్టు ఉపసంహరణ

ఒలింపిక్ పోటీలలో పాల్గొనే ఈజిప్టుజట్టు పోటీల నుండి ఉపసంహరించుకొని స్వదేశానికి బయలుదేరనున్నట్టు ఈజిప్టు బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ అధికారులు తెలియచేశారు.

సినిమాప్రకటనలు

తప్పక చూడండి

నట్రాజ్ పిక్చర్స్ ఇన్‌స్పెక్టర్ భార్య
నిర్మాత శ్రీ కె. వర్మ కథ, దర్శకత్వం, సంగీతం ఎస్. శ్రీలోకచందర్ M.A.

కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్ పండంటి కాపురం ఈస్ట్‌మన్‌కలర్

శ్రీ సారథీ స్టూడియోస్ ఆత్మీయులు నాగేశ్వరరావు వాణిశ్రీ

రాజకుమారిలో రవీంద్ర ఆర్టుపిక్చర్స్ దత్తపుత్రుడు (పూర్తిరంగుచిత్రం)

సుభాషిణీ ఆర్టుపిక్చర్స్ మిత్ర దంపతులు నిర్మాత-దర్శకుడు కె. హేమాంబరధరరావు

77 వ రోజు ఉషశ్రీవారి మానవుడు-దానవుడు

పడమటిశిదుర్గామహాల్‌లో శ్రీరామ్ పిక్చర్స్ నిజం నిరూపిస్తా (పూర్తిరంగుచిత్రం)

ఎన్నినంవత్సరాలు గడిచిపోయినప్పటికీ కన్నతల్లి-ఏనాడో తప్పిపోయిన తనబిడ్డని గుర్తించలేదా? మాతృహృదయం మోసపోతుందా? కన్నతల్లి మమతానురాగాలు మరపురాని రూపకల్పన!

పతకమూరి సుబ్బారాయుడు సమర్పణ భామామూవీస్ కన్నతల్లి

బ్యానరు డి.వివేకానందరెడ్డి, ఆర్. శ్రీరామరావు దర్శకత్వం టి. మాధవరావు సంగీతం: కె.వి. మహదేవన్

లక్ష్మీ ఫిలింస్ LAKSHMI

కళాచక్రవర్తి జగ్గయ్య రెండువిభిన్నపాత్రలలో అత్యద్భుతంగా నటించిన వైవిధ్యభరిత కళాచిత్ర వారి అద్భుత చిత్రం

శభాష్ పాపన్న

అప్పుచేసి పప్పుకూడు

కథ: డి. రామారావు మాటలు: షహీద్‌లాల్

లక్ష్మీ ఫిలింస్ LAKSHMI

రేపు విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	-	అప్సర (ఎ.సి)
గుంటూరు	-	కృష్ణమహల్
విశాఖపట్నం	-	అలంకార్‌థియేటర్
రాజమండ్రి	-	శ్యామలాటాకీస్
కాకినాడ	-	విజైటాకీస్
తెనాలి	-	అలంకార్‌టాకీస్
నెల్లూరు	-	కనకమహల్
విజయనగరం	-	శ్రీకృష్ణ సినిమా
ఏలూరు	-	రమా మహల్
భీమవరం	-	పద్మశ్రీపిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్నం	-	నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	-	నీలామహల్
తణుకు	-	నరేంద్రచిత్రమందిర్
చీరాల	-	గోపాలకృష్ణాటాకీస్
శ్రీకాకుళం	-	సూర్యమహల్
ఒంగోలు	-	శ్రీరామపిక్చర్‌ప్యాలెస్
★	★	★
హైదరాబాద్	-	శాంతి (ఎ.సి)
,,	-	అప్సర
సికింద్రాబాద్	-	రాజేశ్వరి
వరంగల్	-	రాజరాజేశ్వరి
నిజామాబాద్	-	రమేష్
★	★	★
తిరుపతి	-	వి వి మహల్
కర్నూలు	-	అలంకార్
కడప	-	రౌనక్‌పిక్చర్‌ప్యాలెస్
బళ్ళారి	-	ముబారక్‌టాకీస్

మదిరలో 1,500 మంది పెరావో

మదిర, సెప్టెంబరు 5

మదిరలో 15 వందల మంది అన్నార్తులు నేడు తాలూకా ఆఫీసును ఘెరావో చేశారు.

గత 9 రోజులుగా మదిర తాలూకా ఆఫీసు ముందు జరుగుతున్న నిరాహారదీక్ష విరమణ సందర్భంగా ఘెరావో 30 గ్రామాల నుండి వచ్చిన దాదాపు 1500 మంది వ్యవసాయ కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో వందమంది మహిళలు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి వెంకటపతి, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామిశెట్ల జానకిరామయ్య నల్లమోతు పిచ్చయ్య, కె. రామకోటి, టి. గోవిందు తదితరులు ఘెరావోకు నాయకత్వం వహించారు. తాలూకా ఆఫీసులో పని మొత్తం నేడు స్తంభించిపోయింది. తహశీల్దారు ప్రజల వద్దకువచ్చి కరువు పరిస్థితి గురించామని, ఈ విషయం ప్రభుత్వానికి తెలుపుతామని తమ చేతుల్లో ఉన్నంతవరకు కరువు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న కుయ్యం అక్రమరవాణా జరగకుండా ముందు కట్టుదిట్టం చేస్తామన్నారు

ఘెరావో ప్రారంభానికి ముందు పెద్ద ప్రదర్శన జరిగింది. సాయంత్రం 4 గంటవరకు ఘెరావో సాగింది.

తిరువూరులో

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకత్వాన తాలూకా ఆఫీసుఎదుట నేడు మూడవ రోజు దిగాలవారి నిరాహారదీక్ష ప్రారంభమైంది. నేటి నిరాహారదీక్షలో తాలూకా మహిళా సంఘం కన్వీనర్ శ్రీమతి వి. రామకోటమ్మ, శ్రీమతులు డి. విమలమ్మ, గాండ్ల సీతారామమ్మ, గనిపిశెట్టి అచ్చమ్మ (60 సంవత్సరాలు) చిలుకూరు కామాక్షమ్మ కోనవర్తి లక్ష్మీనరసమ్మ (60 సంవత్సరాలు) పాల్గొంటున్నారు.

రెండవదళం నిరాహారదీక్షను విరమించింది. తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ జగన్నాథాచార్యులు నిరాహార వ్రతులకు మజ్జిగ అందజేశారు.

రేపటి ప్రదర్శనకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

బందరులో

బందరులో శ్రీ గోవాడ నిరీక్షణరావు నాయకత్వాన మూడవదళం నేడు నిరాహారదీక్షను ప్రారంభించింది. నేటి నిరాహారదీక్షలో పి. నాగేశ్వరరావు, జి. చలపతిరావు, డి. రాములు, కె సుబ్బారావు, కె. మస్తాన్, జి. కోటేశ్వరరావు, యన్. తనకారావు, తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రిలో

రాజమండ్రిలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యాన తాలూకా ఆఫీసు ముందు నేడు రెండవరోజు ధర్నా జరిపారు.

ధర్నా ప్రారంభం కావటానికి ముందు శ్రీ వి. కాకారావు నాయకత్వాన వట్టణ కమ్యూనిస్టుసమితి, యువజన సంఘం, జట్టు కార్మికులసంఘం, రిక్షా, బండ్లు కార్మికుల సంఘాలకుచెందిన వంద మంది కార్యకర్తలు పట్టణవీధులలో ప్రదర్శన జరిపారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యం. సూర్యనారాయణ, ఎఐఆర్ పార్టీనాయకులు డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ పి. అప్పారావు, ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ రమణయ్యలు తాహశీల్దారును కలుసుకొనిఒక మెమొరాండాన్ని అందజేశారు.

శ్రీయుతులు ఎ. వి. నాగేశ్వరరావు, పి అప్పారావులు ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగించారు. దరల పెరుగుదలను అరికట్టవలసిందిగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని వారు అన్నారు.

తణుకు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No. 455/72 O. S. Dt. 31-8-72

ది 29-9-72 వ తేదీ సాయంకాలము గం. 4.00 ల వరకు గ్రామ పంచాయితీ స్పెషలు ఆఫీసరువారు లేక వారి అనుమతి పొందినవారగాని యీ దిగువ పనులకు సీలు పెండిళ్లు తీసుకొని అదేరోజు సాయంకాలము గం. 4.30 నిముషములకు హాజరు అయిన పెండరుదార్ల సమక్షములో తెరవబడును. తరవాతు చెల్లింపు రశీదులు జతపరచని పెండిళ్లు పరిశీలింపబడవు పెండిళ్లకు సంబంధించిన యితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

నెం.	పనుల వివరము	చెల్లింపబడిన దరావతు
1.	ఆంధ్రకేసరి మాతాశిశు సంరక్షణాలయమునకు ఎలక్ట్రికల్ వగైరా సామానులు 0.05 H. P. మోటారు పట్టుయి చేయుట.	రు. 100-00
2.	పైరింగు చేయుటకు పాయింటు 15 రేటు (ప్రభుత్వమువారి అనుమతి పొందినవారు మాత్రమే)	రు. 25-00

(సం.) కె. లక్ష్మీపతిరావు,
స్పెషలు ఆఫీసరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులు (రహదార్లు-భవనములు) శాఖ

సవరణ నోటీసు

నం-1516/డి1/72 తేదీ 26-8-72

ఈ ఆఫీసునుండి 22-7-72 న జారీ చేయబడిన టిట్ టెండరు నోటీసు నం. 8-/72-7 నకు పాక్షికముగా ఈ క్రింది మార్పులు చేయబడినవి

పై తెలిపిన టిట్ టెండరు నోటీసులోని ఎనులన్నిటికిని టెండర్లు తెరచు తేదీ 30-8-72 నకు బదులుగా 30-9-72 వరకు పొడిగింపబడినది.

టెండరు పరిపత్రములు స్వీకరించుటకు కడపటి తేదీ 20-9-72

టెండరు షెడ్యూల్సు ఇచ్చు తేదీ 22-9-72 నుండి 27-9-72

తక్కిన షరతులు యథాతథముగా నుండగలవు

(సం) వి. రామారావు.

సూపరింటెండింగు ఇంజనీరు

జాతీయ రహదారి సర్కిల్

నెల్లూరు

టెండరు నోటీసు

Roc No. 336/72 A 2 Dated 2-9-72

కృష్ణాజిల్లా దివితాలూకా చల్లపల్లి గ్రామ పంచాయతీలో పనూరు రూ. 7910/- ల విలువగల రోడ్డు పనులు నిర్వహించుటకు, మరియు యీ దిగువ తెల్పిన నీటి విద్యుత్ దీపములు సప్లయిచేయుటకు యీ దిగువ సంతకము చేసిన వారిచే ది. 16-9-72 తేదీ సాయంత్రం 3-30 గంటలవరకు సీలు టెండర్లు స్వీకరింపబడి తిరిగి అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరుకాబడు టెండరు దారుల సమక్షములో సీళ్ళు తెరవబడును. టెండరు షరతులు, మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును. రూ. 5% చొప్పున రోడ్డు పనులకు ధరావతు చెల్లింపవలయును.

40 W. స్ట్రీట్ బల్బులు	100	రూ. 50/- ల ధరావతు
2'-0" ట్యూబులు (20 W.)	40	
4'-0" ట్యూబులు (40 W.)	10	

షరా: రోడ్ల పనులకు యీ పంచాయతీ రిజిస్టరు కాంట్రాక్టరునుండి మాత్రమే టెండర్లు స్వీకరించబడును.

(సం.) పి. రామమోహనరావు, బి. ఏ.

కార్యనిర్వాహణాధికారి.

గుంటూరు జిల్లా శాంతిమహాసభ

(4 వ పేజీ తరువాయి)

అని కోరుతూ మహాసభ తీర్మానాలు ఆమోదించింది.

నిర్లా ఒప్పందాన్ని బలపరుస్తూ, బంగ్లాదేశ్ ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించకుండా వీటో ప్రయోగించిన చైనా ప్రభుత్వతీరును గర్హిస్తూ కూడా తీర్మానాలు ఆమోదింపబడ్డాయి

సెప్టెంబరు 9,10 తేదీలలో విజయవాడలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ శాంతి, ఆఫ్రో ఆసియా సంఘీభావ మహాసభ, 20 నుండి 24 వరకు కరంట్లాలో జరుగనున్న అఖిలభారత మహాసభలు, నవంబరు 20 నుంచి 24 వరకు బెర్లిన్‌లో జరుగనున్న ప్రపంచ శాంతిసంఘ మహాసభలు విజయవంతం కావాలని మహాసభ ఆకాంక్షిస్తూ తీర్మానించింది

నూతన కార్యవర్గం

అనంతరం అధ్యక్షులుగా శ్రీ డి. వి అప్పారావు, ప్రధానకార్యదర్శిగా శ్రీమి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు గంగినేని వేంకటేశ్వరరావు పి. జగన్నాథం, గుర్రం వి.రెడ్డి, సిహెచ్. రామచంద్రన్, కార్యదర్శులుగా శ్రీయుతులు సిహెచ్. ఆంజనేయులు, డాక్టర్ ఏ. రాంప్రసాద్, నాళం రవీంద్రనాథ్‌లను - కోశాధికారిగా శ్రీ చుక్కపల్లి శంకరరావులు మరో తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులుగా కార్యవర్గం ఎన్నికైంది.

భావజాలమంచి మరోతరిని ఉపాధ్యక్షులనిగా కో. ఆప్టు చేసుకొనుటకు కార్యివర్గానికి అనుమతి యివ్వబడింది.

సభల్లో నందిగం పెద్దన్న బృందం పాడిన "వద్దోయ్, యుద్ధంవద్దోయ్", "శాంతి, శాంతి" అనే గేయాలు పలికులను ఉత్తేజితులను చేశాయి.

నెల్లూరులో చక్కెర ధర పెరుగుదల

నెల్లూరు, సెప్టెంబరు 6

నెల్లూరులో స్థానిక పౌర సరఫరా అధికార్లు సృష్టించిన ప్రతిష్టంభనవల్ల చక్కెర కొరత ఏర్పడింది

పలితంగా మార్కెట్‌లో చక్కెర ధర విపరీతంగా పెరిగింది.

కిలో చక్కెర రు. 3.75 నుండి రు. 4 వరకు పెరిగింది. స్థానిక టోకు, చిల్లర చక్కెర డీలరు వేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు ఉత్తర్వు పలితంగా ప్రస్తుత ప్రతిష్టంభన ఏర్పడిందని చెప్పబడుతుంది.

చైనా విదానాలలో మార్పులకు కారణం మావోయిస్టు విదానాల వైపల్యమే

—"ప్రావ్దా" వివరణ

మాస్కో, సెప్టెంబరు 6

చైనా అంతరంగిక విదానాలలో వచ్చిన కొన్ని మార్పులు "మావోయిజం విఫలం పలితమేకాని, విజయం కాదని" సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" విన్న తెలియ చేసింది.

ఐక్య రాజ్య సమితిలో ప్రవేశం అనంతరం "తృతీయ ప్రపంచ" దేశాల పట్ల కూడా చైనా ఎత్తుగడల విదానాలన్నీ పెకింగ్ మార్చుకున్నదని వ్యాస రచయిత బవన్ అలెగ్జాండ్రియెవ్ పేర్కొన్నారు. చైనా నాయకత్వం నిరంతరం వర్తమాన దేశాల తెగకు చైనా చెందుతుందని ప్రకటించుకుంటూ, ఆఫ్రో-ఆసియా ప్రజల స్నేహితుని, వారి ప్రయోజనాల రక్షకుని పాత్రలో బయటకు రావాలని ప్రయత్నిస్తున్నది.

సోవియట్ యూనియన్ అంతర్జాతీయ ప్రతిష్ఠను తక్కువ చేసేందుకు ప్రయత్నిస్తూ, వర్తమాన దేశాలలో సోవియట్‌పట్ల అనమ్మకం, వైషమ్యం కలిగించేందుకు మావోయిస్టులు ఐక్యరాజ్యసమితి వేదికనుండి రెట్టింపు ఉత్సాహంతో సోవియట్ పై నిందలు ప్రచారం చేస్తున్నారు. ఆ విధంగా చేయటంద్వారా బద్ధశత్రువైన సామ్రాజ్యవాదం, పరవాదంపై పోరాటాలనుండి వర్తమాన దేశాల ప్రజలను ప్రక్కకు మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విధానం ప్రధానంగా వర్తమానదేశాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉద్దేశింపబడిందనటంలో సందేహంలేదు.

చైనా అంతరంగిక పరిస్థితిపై ఈనాటికి కూడా 1971 సెప్టెంబరు సంక్షోభం ప్రభావం తీవ్రంగా వున్నది 1971 సెప్టెంబరు సంక్షోభంలోనే మావోయిస్టు అగ్ర నాయకత్వంలో చీలిక ఏర్పడింది. ప్రస్తుత పాలక నాయకత్వం పరిస్థితి అనిశ్చితంగా వున్నదనే అభిప్రాయం ప్రజలలో తీవ్రంగా వున్నది.

చెన్ పొటాన్‌కు ముందుగా లిన్‌పియావో తొలగింపు యీ సంక్షోభం పెరుగుదలకు దిన్నం. మావోయిస్టుల పైద్ధాంతిక, రాజకీయ వైఫల్యాలకు యిది గట్టిదెబ్బ ఏవిధంగా చూసినా వివిధ ధోరణుల ప్రతినిధుల మధ్య చైనా నాయకత్వంలో పోరాటం కొనసాగుతూనే వున్నది.

అగ్రరాజ్య జాతీయ దురహంకార ఆధ్యాలను సాధించేందుకుతమప్రధాన అడ్డంకిగాభావిస్తున్న సోవియట్ యూనియన్, యితర సోషలిస్టు దేశాలపై పోరాటం మొత్తం మావోయిస్టుల విధానానికి ప్రధాన దృక్పథంగా కొనసాగుతూనే వున్నదని రచయిత పేర్కొన్నారు.

చైనాలో సామాజిక, రాజకీయ పరిస్థితులను మావో వ్యక్తిపూజ యింకా అవివార్యంగా నిర్ణయించే అంశంగా వున్నదని బవన్ అలెగ్జాండ్రియెవ్ తెలియ చేశారు.

దేశాభివృద్ధి అవసరాలు, సాంస్కృతిక రంగంలో కూడా పెకింగ్ తన విధానాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

సాంస్కృతిక విప్లవం పలితంగా మేధావుల పట్ల, సంస్కృతి పట్ల అనుసరించిన అనాగరిక వైఖరి తప్పు అని ప్రస్తుతం ప్రకటించారు ఈ వైఖరికి దురదుడుకు వాదులు, అవాకవాదులు కారణమని వివరిస్తూ తప్పు చెపుతున్నారు. అయితే సంస్కృతి విప్లవం దశలో మావోయే యూనివర్శిటీలు, పాఠశాలలు మొసళ్ళు, తాబేళ్ళు, యితరత్రా వుండే బురదగుంటలని ప్రకటించారు

నాలుగుసంవత్సరాల క్రితం చైనాఉన్నత మాధ్యమిక విద్య సంస్థలను మూసివేశారు పార్టీ ప్రభుత్వ సంస్థలకు ధ్వంసం చేసేందుకు, పార్టీ పాతకార్యకర్తలను కొట్టేందుకు విద్యావసియ సాధనంగా విద్యార్థులనుమావోయిస్టులు ఉపయోగించుకున్నారు, చైనానాయకత్వంఇప్పుడు పాఠశాలలు,సంస్థలు, యూనివర్శిటీలలో క్లాసులు నిర్వహించాలని నిర్ణయించింది

అధ్యయన కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించారు. గతంలో ఫ్యూడలిజం కలుపు మొక్కలుగా ముద్రవేసినచైనా ప్రాచీనసాహిత్యాన్ని ప్రత్యేకంగా అమ్మేందుకు అనుమతి యిచ్చారు.

అయితే ప్రస్తుతం దేశంలోసాంస్కృతిక వెల్లువ గురించి మాట్లాడేందుకు అవకాశం లేదు. దేశంలో ఒక్క కథగాని లేక నవలగాని కనపడటంలేదు. సినిమాలలో ఒక్క కథాచిత్రం కూడా ప్రదర్శించటం లేదు. ఆడుసినకటపెరాలు, బాలెట్లకు సంబంధించిన సినిమాలకు మినహాయింపు వున్నది.

గతంలో మాదిరిగా రాజకీయ తరగతులు "మావోసెటుంగ్ ఆలోచనలు" అధ్యయనానికే పరిమితంచేశారు.

గోవిందరెడ్డిపాలెం కుట్ర కేసులో నిందితుల విడుదల

నెల్లూరు, సెప్టెంబరు 6

గోవిందరెడ్డిపాలెం సర్పంచ్ కుట్ర కేసులో మొత్తం 29 మంది నిందితులూ నిర్దోషులని నెల్లూరుజిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ రమానాథశాస్త్రి నిన్న తీర్పు యిచ్చారు.

ముతుకూరు గ్రామంలో గానుపాటి రామచంద్రారెడ్డి (యస్. యల్. సి.) బుజ్జిరెడ్డి దయాకరరెడ్డివంటి భూస్వాములను చంపేందుకు నక్సలైట్లుగా అనుమానింపబడిన 36 మంది వ్యక్తులు కుట్రపన్నారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది.

1971 ఎప్రిల్ 20 వ తేదీన గోవిందరెడ్డిపాలెం హరిజనవాడలో ఒక ఇంటముందు నాటుబాంబు పేలింది. పోలయ్య అనే వ్యక్తి మరణించాడు. పైనక్సలైట్లే ఆ బాంబు పేల్చారని అనుమానింపబడింది వెంటనే 36 మందిని అరెస్టు చేశారు.

సెక్షన్ 120 (బి) కుట్ర, సెక్షన్ 399 (దొమ్మికి సన్నాహం చేయడం)ల క్రింద వారిపై కేసు పెట్టబడింది. కేసును రెండుగా విభజించారు పై నేరాలు 21 మందిపై ఆరోపించబడ్డాయి శ్రీయుతులు వెన్నంరెడ్డి, నారాయణరెడ్డి, వెంకటసత్యం, పోలిశెట్టి వెంకటరామయ్య మొదలైన ఏడుగురిపై ప్రత్యేకమైన కేసు పెట్టబడింది. గత ఆగస్టు 17 వ తేదీన విచారణ కొనసాగడానికి వారు అనుమతించకపోవడంతో ప్రత్యేకమైన కేసు పెట్టారు.

ప్రాసిక్యూషన్ వారిచ్చిన అసంపూర్తి సమాచారం, అసమర్థతతో కూడిన పరిశోధనల దృష్ట్యా, ఈ కేసులోని 29 మంది నిందితులూ మొదటి ఆరోపణ అయిన కుట్రగానీ, రెండవ ఆరోపణ అయిన దొమ్మికి సన్నాహాన్నిగానీ జరపలేదని జడ్జి నిన్న తీర్పులో తేల్చారు.

నిందితులతరపున శ్రీయుతులు వి అనంతరామయ్య, సి వి. సుబ్బారామయ్య వాదించారు.

రేడియో

శుక్రవారం సెప్టెంబరు 8

శక 1894 భాద్రపద 17

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 5-55 వందేమాతరం, సుప్రభాతం; 6-02 అం. వా: 6-05 భక్తిరంజని; 6-40 సూక్తి ముక్తావళి; 6-45 పొలంపనులు; 6-55 ప్రబోధగేయాలు; 7-02 అం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-25 మదురై మణి అయ్యర్; 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 కుటుంబ నియంత్రణ కార్యక్రమం; 8.25 హై. వలె: 9-00 హిం. వా: 9-02 అం. వా: 9-04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉద్యోగ ప్రాథమిక పాఠశాలలకు; 12-05 వేణువు; 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం; 1-10 పనిడిపంటలు; 1-20 చిత్రతరంగిణి; 1-30 తరుణీమంజరి; 1-59 వాతావరణ సూచన; 2-00 అం. వా: 2-10 ఉన్నత పాఠశాలలకు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 వేణువు; 5-55 సుప్రసంసారం; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 స్థానిక ప్రకటనలు; 6-20 పద్యపఠనం; 6-40 చిత్రతరంగిణి; 6-50 కబుర్లు; 6-55 నేద్య సమాచారం; 7-00 ప్రకటనలు; 7-02 అం. వా: 7-04 కార్యక్రమవిశేషాలు; 7-05 తె. వా: 7-15 పండ సీమలు; 7.45 యువభారతి; 8-00 నడుస్తున్న చరిత్ర; 8-10 ఈ మానవుని పాట; 8-15 ఉభయకుశలోపరి; 8-30 యువభారతి; 8-45 హిం. వా: 9-00 అం. వా: 9-15 భారత వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం; 6-02 అం. వా: 6-04 మంగళధ్వని - కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 సూక్తి ముక్తావళి; 6-45 వాద్యగోష్ఠి; 6-55 పాడి పంట; 7-02 అం. వా: 7-04 కార్యక్రమ వివరణ; 7-05 తె వా: 7.15 గాంధీమార్గం; 7-25 పంకజ్ కర్తసం; 7.45 గానసుధ; 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 వి. వలె; 8-35 ఆకెళ్ళ మల్లికార్జునశర్మ, 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉద్యోగ ప్రాథమిక పాఠశాలలకు; (ఏ.నుండి రిలే) 12-05 గానసుధ; 12-20 హిందీ పాఠము; 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం; 1-10 చిత్రసీమ; 1-30 తడబడి మందలి; 1-59 వాతావరణసూచన; 2-00 అం. వా: 2-10 ఉన్నత పాఠశాలలకు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 వి. వలె; 5-55 సుప్రసంసారం; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 ఉ. వా: 6-25 కార్యక్రమ వివరణ; 6-30 గ్రామసీమలు; 6-55నేద్య సమాచారం; 7-00 అనగ - అనగరథానికి; 7-05 తె. వా: 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-45 వంటింటి కార్యక్రమం; 8-00 నడుస్తున్న చరిత్ర; 8-10 విరామ సంగీతం; 8-15 ఆకెళ్ళ మల్లికార్జునశర్మ; 8-45 హిం. వా. (కడప మాత్రమే); 9-00 అం. వా: 9-15 భారత్ భారతి; 9-30 వి. వలె; 10-30 వాతావరణ సూచన; ప్రసార సమాప్తి.





విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రచురణకర్త ఆండ్ ఎన్లిమరీ టి వెంకటేశ్వరరావు ఎడిటర్ ఏ రామచంద్రరావు ముద్రణ స్వతంత్రఆర్ట్‌ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57